ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 05, అక్టోబర్ 2024 16 పేజీలు

# దండకారణ్యంలో.. భీకర పోరు

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**36 మంది మావోయిస్టులు మృతి**

చర్ల, ప్రభాతవార్త : దండకారణ్యంలోని మావోయిస్టులకు కంచుకోట ప్రాంతమైన అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భీకర పోరు జరిగింది. ఈ పోరులో సుమారు 36 మంది మావోయిస్టులు మృతిచెందారు. మరికొంతమంది మావోయిస్టులకు గాయాలైనట్లు తెలిసింది. మావోయిస్టులు 20వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంలో ఆ దిశగా అడుగులు వేశారు. దండకారణ్యంలోని అటవీ ప్రాంతాలలో భారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నిఘా వర్గాలు పసిగట్టాయి. ఈ క్రమంలో అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో మావోల డెన్‌పై దాడికి దిగారు.

2వ పేజీలో...



- మావోయిస్టు ఉద్యమానికి కోలుకోని దెబ్బ
- వార్సికోత్సవాల వేళ మావోలకు గట్టి ఎదురుదెబ్బ
- ఒక ఏకే 47, ఎస్.ఎల్ఆర్ తోపాటు ఇతర ఆయుధాలు మందుగుండు సామాగ్రి స్వాధీనం
- అబూబ్ మడ్ అటవి ప్రాంతంలో ఘటన
- తెలంగాణా, ఆంధ్ర సరిహద్దులో వెలసిన మావోయిస్టు పోస్టర్లు..

## సింగరేణి బాధితులను ఆదుకుంటాం

దెబ్బతిన్న ఇళ్ల ప్రదేశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

16వ పేజీలో...

# రాష్ట్రంలో సౌర విద్యుత్తును బలోపేతం చేసే చర్యలు

- పైలట్ ప్రాజెక్టు ద్వారా అధ్యయనం
- రేడ్కో, విద్యుత్ శాఖ సంయుక్తంగా ముందుకు
- సిరిపురం కొండారెడ్డిపల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు
- సిరిపురం గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన విద్యుత్ శాఖ సీఎండి వరుణ్‌రెడ్డి



16వ పేజీలో...






# పాల్వంచలో అక్రమ దందాలకు అండగా... ఆ అధికారి



పాల్వంచ, అక్టోబర్ 4 – ప్రభాతవార్త:

- ప్రతీ పనికో రేటు... ఆయన రూటే సపరేటు...
- కాసులిస్తే కొమ్ముకాస్తున్న అధికారి
- కాసుల కోసం కీచకుడికి కొమ్ము కాస్తున్న అధికారి.?
- ఫోక్సో కేసు నమోదైనా... నో రిమాండ్...?
- ఇసుక మాఫియా వెనుక అధికారి ఎవరు..?

8వ పేజీలో...

# దండకారణ్యంలో భీకర పోరు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఛత్తీస్‌గఢ్ లోని మావోయిస్టులపై మరో సారి భద్రతా బలగాలు విరుచుపడ్డాయి.నారాయణపూర్ దంతెవాడ జిల్లా సరిహద్దు అటవిప్రాంతమైన అబూజ్ మడ్ ప్రాంతంలో మావోయిస్టు లు సమావేశం అయ్యారన్న పక్క సమాచారంతో నారాయణపూర్ దంతెవాడ జిల్లాలకు చెందిన సిఆర్ పిఎఫ్ కోబ్రా డిఆర్జీ బస్తర్ ఫైటర్స్ ఎస్.టిఎఫ్ బలగాలు సంయుక్తంగా కూబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు సమావేశం అయిన ప్రాంతానికి చేరుకోవడంతో భద్రతా బలగాల రాకను గమనించిన మావోలు కాల్పులకు దిగడంతో విధిగా భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు.ఇరువురి మధ్య సుమారు రెండుగంటలకు పైగా హెూరాహెూరీగా కాల్పులు జరిగాయి.కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని గాలిచించిన పోలీసులు 36 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యం అయ్యాయి. ఒక ఏకే 47 ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ ఇతర ఆయుధాలు మందుగుండి సామాగ్రి నిత్యవసర వస్తువులు లభించాయి.ఈ ఎదురుకాల్పుల్లో మరికొంత మంది మృతిచెందే అవకాశం ఉందని నారాయణ పూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ మీడియాకు తెలిపారు.తప్పించుకున్న మావోల కోసం గాలింపు చర్యలు చేపట్టామని మరికొంత మంది గాయపడినట్లు ఆయన తెలిపారు.ఈ ఎన్ కౌంటర్ ను బస్తర్ రేంజి ఐజీ. సుందర్ రాజ్ తోపాటు పోలీసు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**మావోయిస్టు ఉద్యమానికి కోలుకోని దెబ్బ**

చత్తీస్ ఘడ్ దండకారణ్యంలో సుమారు రెండు దశాబ్దాలుగా సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమానికి గడిచిన ఏడాది కాలంగా ఎదురుదెబ్బలు తగులుతున్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని మూడేళ్లలో కూకటివేళ్లతో సహ నిర్మూలిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించిన విధంగానే అణిచిత చేపట్టారు.కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మావోల అణివేతకు ఉపక్రమించాయి.ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్ లు జరుగుతున్నాయి.మునుపెన్నడూ లేని విధంగా గడిచిన ఏడాది కాలంలో సుమారు 400 మంది వరకు మావోలు మృతిచెందగా అనేక మంది లొంగిపోయారు.మావోయిస్టు ఉద్యమ ప్రస్థానం తాజాగా శుక్రవారం జరిగిన ఎన్ కౌంటర్ పెద్దది.గతంలో ఇంత పెద్ద మొత్తంలో మావోయిస్టులు చనిపోయిన దాఖలాలులేవు. మావోయిస్టు పార్టీగా ఆవిర్భావం చెంది రెండు దశాబ్దాలు గడిచిన సందర్భంలో ఆవిర్భావ ఉత్సవాలను దండకారణ్యంలో ఘనంగా నిర్వహిస్తున్న సమయంలో ఈ సంఘటన జరగడం మావోయిస్టు పార్టీని కోలుకోని దెబ్బగా చెప్పవచ్చును..

**కలకలం రేపిన వాల్ పొస్టర్లు**

తెలంగాణా ఆంధ్ర సరిహద్దులో మావోయిస్టు వాల్ పొస్టర్లు కలకలం రేపాయి.మావోయిస్టు 20 వ వార్సికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని వాల్ పొస్టర్లలో పేర్కొని ఉంది.భద్రాచలం పట్టణానికి కూరవేటు దూరంలో మావోయిస్టు పొస్టర్లు వెలవడం అలజడి నెలకొంది.ఈ వాల్ పొస్టర్లు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ పేరిట వెలిసాయి.

# సైబర్ మోసాలతో ప్రజలు బెంబేలు

**ఫేక్ కాల్స్‌తో బ్లాక్ మెయిలింగ్**

**నిస్సాహాయ స్థితిలో ప్రజలు**

**దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 4 ప్రభాతవార్త**

ఆధునికత ఎంతగా అభివృద్ధి చెందిందో అంతకు రెట్టింపుగా అది చెడు కార్యక్రమాలకు కూడా అవకాశాలు కల్పిస్తుంది. సహజంగా రాంగ్ నంబర్స్‌తో ఫోన్లు రావడం, అవి రాంగ్ నంబర్ అని చెప్పడం గతంలో చూశాం. తాజా గా సైబర్ మోసాలతో జీవితాలు గడిపేవాళ్ళు బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేయడం వాటినుండి సంబందిత ఖాతాదారుడితో మాట్లాడుతూ అకౌంట్ వివరాలు, ఒటిపిలు తెలుసుకొని మోసం చేయడం, చివరకు పోన్‌పే ల ద్వారా కూడా డబ్బులు డ్రా చేసుకున్న పరిస్థితితులను అనేకం గతంలో గమనించాము. కానీ వాటికి విరుద్ధంగా తాజా గా నయా దందాకు ఫేక్ మోసగాళ్ళు తెరలేపారు. ఏదేని వాట్సాప్ ఉన్న నంబర్‌కు వాట్సాప్ కాల్ చేసి డైరెక్ట్ గా డబ్బులు డిమాండ్ చేస్తున్న ఘటన మండలంలో ఓ వ్యక్తికి గురువారం ఎదురైంది. ప్లస్92 3281139153 నంబర్ నుండి వాట్సాప్ కాల్ చేసిన వ్యక్తి నంబరుకు ఒక పోలీస్ ఉన్నతాధికారి వాట్సాప్ (డిపి ) ఫోటో పెట్టుకొని ఫోన్‌కాల్ లో బెదిరించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఐతే ఆర్థికంగా ఎటువంటి నష్టం లేకపోయినప్పటికి ఆ ఫేక్ కాల్ వచ్చినేనిమిది నిమిషాలు మాత్రం బాదితుడు అల్లకల్లోలం అయ్యాడు. చివరికి ప్రాణాలు సైతం గాలిలో కలిసేంత ప్రమాదాన్ని ఆ ఫేక్ సైబర్ నేరగాడు సృష్టించాడు. ఇంతకీ ఏమి జరిగిందో పరిశీలిస్తే .... ఎప్పటిలాగానే సాధారణ వ్యక్తి తన మొబైల్ ద్వారా కిరాణం షాపులో పోన్‌పే చేస్తున్నాడు. ఆ సమయంలో ఒక్కసారిగా తన వాట్సాప్ నంబర్ కు వాట్సాప్ కాల్ వచ్చింది. పోలీస్ ఉన్నతా ధికారి డిపి ఫోటో ఉండట



ఫేక్ కాల్ చేసిన వ్యక్తి ఫోటో

ంతో ఆ సాధారణ వ్యక్తి వాట్సాప్ కాల్ ను ఆన్సర్ చేశాడు. అంతే గుండెలు పగిలే షాకింగ్ ఇచ్చాడు ఆ ఫేక్ కాల్ నేరగా డు. ఫోన్ లో హిందీ భాషలో మాట్లాడుతూ " మీ అబ్బాయి ఇప్పుడు మా కస్టడిలో ఉన్నాడు. ఈ పేరు మీ అబ్బాయిదేనా...? అంటూ హిందీ భాషలో తన కుమారుడి పేరును స్పష్టంగా వివరించాడు. దాంతో సాధారణ వ్యక్తికి ముచ్చె మటలు పట్టాయి. అందుకు సమాధానంగా ఆ అవును సార్ ఏమి జరిగిందని భాదతో వచ్చీరాని హిందీలో అడిగాడు. వెంటనే సమాధానంగా చాలా సీరియస్ గా మీ అబ్బాయి మాకు దొరికాడు, వినండి వాయిసన అంటూ అబ్బాయి ఏడుస్తూ ఉన్న వాయిసన ను వినిపించాడు. అయోమయంలో ఉన్న తండ్రికి ఏమిచేయాలో తెలియక గుండె పట్టుకొని వెక్కివెక్కి ఏడుస్తూ ... ప్లీజ్ ..మా అబ్బాయిని ఏమి చేయకండి.. ప్లీజ్ అంటూ వేడుకోవడం చేస్తూనే ఏమీ చేయలేని నిస్సాహాయ స్థితితో మిన్నకుండి పోయాడు. అంతలో సైబర్ నేరగాడి నుండి డబ్బులు డిమాం డ్ చేస్తూ మాట్లాడారు. వెంటనే పోన్ పే ద్వారా యాభై వేలు పంపండి, మీ అబ్బాయిని సురక్షి తంగా ఇంటికి చేర్చుతామని అన్నారు. అబ్బాయి తండ్రి ఏమి చేయాలో తెలియక, హిందీ భాష రాకపోవడంతో దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు మాట్లాడు కుంటూనే భయంతో వెళ్ళి పోలీసులకు ఫోన్ ఇచ్చాడు. విషయం చెప్పగానే స్థానికంగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ ఒకరు స్పందించి ఆ పోన్ కాల్ కు ఆన్సర్ చేసే ప్రయత్నంతో ఎవర్రా ను వ్వు, ఎక్కడ నుండి కాల్ చేస్తున్నావు అనగానే ఫేక్ నేరగాడు ఆ ఫోన్ ను కట్ చేశాడు. పోలీసు లకు ఆ తండ్రి భయపడుతూ జరిగిన విషయం అంతా చెప్పాడు. భయపడకండి.. ఇలా సైబర్ నేరగాళ్ళు ఈ విధంగా ఈ మధ్యకాలంలో ఎక్కువగా చేస్తున్నట్లు తెలుస్తుంది. సైబర్ క్రైమ్ శాఖ వీరికోసం గాలిస్తుంది.. ఎటువంటి సమాచారం తెలిసినా పోలీసులకు తెలియజేయాలని తెలపడంతో ఆ తండ్రి ఊపిరి పీల్చుకున్నాడు. ఎవరైనా తెలియని వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చినా లేదా, బ్యాంక్ అకౌంట్ నంబర్ వివరాలు అడిగినా దయచేసి క్రొత్త వ్యక్తులకు తెలియజేయకండి.

# రక్తపరీక్ష కేంద్రాన్ని అన్ని పీహెచ్‌సీలలో ఏర్పాటు చేయాలి

**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల మండల కేంద్రంలో బీఎస్ రామయ్య భవనంలో సీపీయం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముందుగా సీపీయం పార్టీ సీనియర్ నాయకులు దేశి బాబురావు పాల్గొని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. చర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షా కేంద్రం లేదని దీనికి గాను కొయ్యూరు పీహెచ్‌సీకు వెళ్ళి రక్త పరీక్షలు చేయించుకోవడం ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని, సుమారు రోజుకు 100 నుంచి 150 మంది పేషెంట్లు రావడం జరుగుతుందని అన్నారు. అందుకని ప్రజా శ్రేయస్సు కోరి కొయ్యూరులో ఉన్నటువంటి రక్త పరీక్ష కేంద్రాన్ని వారంలో మూడు రోజులు చర్ల ఆసుపత్రి నందు మరో నాలుగు



రోజులు కొయ్యూరు ఆసుపత్రి నందు ఏర్పాటు చేయగలరని సీపీయం పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల దశల వారి పోరాటాలు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామని భవిష్యత్తులో డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్‌ను కూడా కలవడానికి సిద్దంగా ఉన్నామని సీపీయం మండల కార్యదర్శి మచ్చా రామారావు డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు శ్యామల చంద్రం, ఇర్పి ముత్తయ్య, పరిశిక నూరిబాబు, శ్యామల కాంతాయ్య, ముర్రం రామ్మూర్తి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో మహాలక్ష్మి అమ్మవారి అలంకారంలో అమ్మవారి దర్శనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది భక్తులు మహాలక్ష్మి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, నర్సింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, పలువురు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# తూరుబాక వద్ద తాత్కాలిక రహదారి నిర్మాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామ శివారు వద్ద ప్రధాన రహదారిపై గత కొన్ని రోజుల క్రితం కల్వర్టు కృంగింది. దీంతో వాహనదారులు భయబ్రాంతుల నడుమ ఆ ప్రదేశంలో వెళ్ళాల్సి వచ్చింది. దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, సంబందిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్, భద్రాచలం ఆర్డీవోలకు కల్వర్టు పరిస్థితిపై సమాచారం అందించారు. దీంతో జిల్లా కలెక్టర్ భద్రాచలం ఆర్డీవో సూచనలు, మార్గదర్శకాల మేరకు ఆర్ అండ్ బీ అధికారులు రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలతో తాత్కాలికంగా కల్వర్టు పక్కనుంచి ప్రత్యామ్నాయంగా ఒక రహదారిని నిర్మించారు. కల్వర్టు కృంగిన ప్రాంతం నుంచి కొన్ని రోజులుగా భారీ వాహనాలను వెళ్ళకుండా నిలుపుదల చేశారు. పలు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. కల్వర్టు పక్కనుంచి రహదారిని నిర్మించడంతో యధావిధిగా వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి.

# కోడిపందాల స్థావరంపై పోలీసుల దాడి

**-ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని జిన్నెలగూడెం గ్రామశివారులో కోడి పందాల స్థావరంపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం దాడి చేశారు. జిన్నెలగూడెం గ్రామసమీపంలో కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారంతో ఈ దాడులు నిర్వహించగా పోలీసులను చూసి కొంతమంది పారిపోగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4500ల నగదు, రెండు కోడి పుంజులు కోడి కత్తులు, మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎస్సై గణేష్ ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంతానలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన మహాలక్ష్మి అమ్మవారు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో గల బ్రాహ్మణ వీధిలో శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేశారు. మండపం ఎంతో ఆకర్షణగా నిలిచింది. కాగా శుక్రవారం రెండవ రోజు మహాలక్ష్మి అమ్మవారు సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకస్వాములు అమ్మవారి ముందే విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా పలువురు మహిళలు సామూహిక కుంకుమ పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసి ప్రసాదాలను అమ్మవారికి నివేదించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అన్నం ఫౌండేషన్

### యాచక వృద్ధుడు, వృద్ధురాలి అంత్యక్రియలు



*క్రైం ఖమ్మం అక్టోబర్ 04, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్నటువంటి బస్‌స్టాప్‌లో గుర్తుతెలియని యాచక అనాథ 70 సంవత్సరాల వృద్ధుడు అతని దగ్గర ఎలాంటి ఆధారాలు లేవు. మృతి చెందగా ఖమ్మం టూ టౌన్ పోలీస్ వారి సూచన



మేరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం సేవా ఫౌండేషన్ ఘటన స్థలానికి చేరుకొని పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరచడం జరిగినది.

### మరొక మృతదేహం లభ్యం

ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ల కార్ల షెడ్డులో వల్లెపు అంజమ్మ 50 సంవత్సరాలు ఈమె కామేపల్లి మండలం పండాతాపురానికి చెందిన వృద్ధురాలు పక్షవాతం, అనేక రకాల వ్యాధులతో నడవలేని స్థితిలో ఉండి వైద్యం అందక మృతి చెందగా పోలీసుల సమాచారం మేరకు కూతురు మంగ అల్లుడు వచ్చి మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరై వీరికి పండితాపురంలో సొంత ఇల్లు లేక ఇంటి యజమాని తిరస్కరించగా మృతదేహాన్ని రావద్దు అనగా దు:ఖిస్తుండగా ఓపి పోలీసుల ద్వారా అన్నం ఫౌండేషన్‌కి సమాచారం ఇచ్చి తన దీనస్థితి చెప్పుకోగా మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్‌కి తరలించి భద్రపరచడం జరిగినది రేపు ఈ మృతదేహానికి కుటుంబ సభ్యుల సమక్షంలో దహన సంస్కారం చేయనున్నారు.

మరియొక ఘటనలో దానవాయిగూడెం కి చెందిన ఒక ముస్లిం మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా అర్బన్ పోలీసుల సమాచారం మేరకు పోలీసుల సమక్షంలో అన్నం ఫౌండేషన్ సదరు మహిళ మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేసిన ఎస్సై రమణారెడ్డి

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:*



గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా శుక్రవారం మండలంలో జాతీయ ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సుల్లో, కిరాణా షాపుల్లో పలు కాలనీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి ఆకస్మికంగా సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రమణరెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని, వారికి ఎప్పటికప్పుడు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించడంలో ప్రజలు, యువత కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మండలంలో గంజాయి మూలాలను తొలగించడం కోసం పోలీసులు పటిష్టంగా పనిచేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లోడాగ్‌స్క్వాడ్ సిబ్బంది రఘురాంరెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మలాడానికి పర్మిషన్ కావాలా...



*ఎర్రుపాలెం, అక్టోబరు 4, ప్రభాతవార్త:*

తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు విరుద్దంగా బతుకమ్మలాడటానికి పర్మిషన్ కావాలా అని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం ఎర్రుపాలెంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని భీమవరం గ్రామంలో ఆనవాయితీగా మహిళలు బతుకమ్మ సంబరాలు ఒకే స్థలంలో ఆడుతుండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ఈ ప్రభుత్వ స్థలంలో బతుకమ్మలాడటానికి వీల్లేదని అధికారులు హుకుం జారీ చేయటం సిగ్గుచేటన్నారు. బతుకమ్మలాడుతుండగా అధికార పార్టీ వారు అధికారులకు ఆదేశాలు ఇచ్చి సీఎం రేవంత్‌రెడ్డి మహిళామణులు బతుకమ్మలు ఆడుతుండగా వారిపై ప్రతాపం చూపటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పరిపాలనలో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. అరాచక పాలనకు కాంగ్రెస్ నాయకుల్లారా మీ అరాచక ప్రభుత్వానికి త్వరలోనే చరమగీతం పాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, మాజీ జడ్పీటీసీ శీలం కవిత, నాయకులు యన్నం శ్రీనివాసరెడ్డి, సొరనేని రామకోటేశ్వరరావు, మందడపు చిన్నబాబు, సంక్రాంతి కృష్ణారావు, సగ్గుర్తి కిషోర్‌బాబు, శీలం జయలక్ష్మీ, శ్రీకాంత్‌రెడ్డి, శీలం కృష్ణారెడ్డి, కామిశెట్టి పవన్, కాలసాని వెంకటనారాయణ, ఇనుపనూరి భాస్కర్‌రావు, కూరపాటి నాగేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు, వేమిరెడ్డి క్రిష్ణాయమ్మ, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, యరమల అచ్చిరెడ్డి, రంగారావు, బాబు, అనుమోలు నాగేశ్వరరావు గుర్రాల రవి, గంగారపు బాబు, కనకాల సూరిబాబు పాల్గొన్నారు.

## ఎటువంటి అనుమతులు లేకుండా బతుకమ్మలాటలు



*ఎర్రుపాలెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:*

ఎటువంటి అనుమతులు లేకుండా భీమవరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బతుకమ్మలాటలు ఆడాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ జడ్పీటీసీ శీలం కవితతోపాటు పలువురు మహిళలు ప్రయత్నించారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఎర్రుపాలెంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ అనుమతి లేనందున కార్యాలయం ఎదురుగా ఒక పార్టీ వర్గానికి చెందిన వారు బతుకమ్మ ఆడటంవల్ల గ్రామంలో ఇతర వర్గాల వారికి ఆటకం కల్గుతుందన్నారు. పంచాయతీ నోటీసును ఖాతర్ చేయకుండా ప్రవర్తించారన్నారు. గత ఏడాది పంచాయతీ కార్యాలయ ప్రారంభ సమయంలో ప్రొటోకాల్‌ను దిక్కరించి ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పేరు లేకుండా జిల్లాపరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ ప్రారంభించారన్నారు. భట్టి విక్రమార్క ఇలాకా అన్న విషయం ఆరోజు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. నమ్మిన వాళ్లను నట్టేట ముంచి పదే పదే పార్టీలు మారే మీరా భట్టి విక్రమార్కను విమర్శించేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహారావు, శ్రీనివాసరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పోలీసును అరెస్టు చేసిన ఎస్సై

*లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:*

మండలంలోని రేగళ్ల కొత్తూరు గ్రామం వద్ద రహదారిపై వస్తున్న వ్యక్తికి పోలీసు అని చెప్పి భయపెట్టి డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు లక్ష్మీదేవిపల్లి పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి సదరు వ్యక్తి గుంటూరు శ్రీను అలియాస్ నకిలీ విలేఖరి (నకిలీ పోలీస్)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇతనిపై గతంలో కూడా పలు కేసులు ఉన్నట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో మల్లయ్య మృతి



*కొణిజర్ల,అక్టోబర్ 4, ప్రభాతవార్త :*

మండల పరిధిలో గల పెద్దమునగాల గ్రామానికి చెందిన మల్లయ్య (70) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై మృతి చెందారు. మృతి విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్‌రావు, పలువురు నాయకులు కలిసి మృతుని ఇంటికి వెళ్ళి చింతల మల్లయ్య భౌతిక ఖాయంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి జోహార్లర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చింతల మల్లయ్య మరణ వార్త దిగ్భ్రాంతి కలిగించిందని, నిబద్ధత కలిగిన గొప్ప నాయకున్ని కోల్పోవడం దురదృష్టమని, ఆయన సేవలను కొనియాడి వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, ధైర్యాన్ని చెప్పి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో చింతల మురళి, దామా శ్రీనివాసరావు, ఓర్సు ఆంజనేయులు, బండారుపల్లి బాస్కర్‌రావు, చింతనిప్పు సత్యం, పాపిరెడ్డి లాలయ్య, సవల నర్సింహారావు, చింతల ముత్తయ్య, గోవర్ధన్, మద్దినన్ని వెంకటయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులు ఐఎన్‌టియుసిలో చేరిక



*బోనకల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

మండలంలోని మిషన్ భగీరథ కార్మికులు ఐఎన్‌టియుసిలో చేరారు. శుక్రవారం ఆ సంఘం మండలాధ్యక్షులు మేకల శరత్ కుమార్ ఆధ్వర్యంలో తొలికొండ కృష్ణారావు, కారుమంచి శ్రీను, కారుమంచి వెంకటేష్‌లకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, నాయకలు పైడిపల్లి కిశోర్, చేబ్రోలు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐఎన్‌టియుసి మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు తలారి రాములు, జిల్లా అధ్యక్షులు వేల్పుల అనంతరాములు, ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, సహాయ కార్యదర్శి కోపూరి నాగేశ్వరరావు, కంచపోగు ఉపేందర్, కారుమంచి ప్రసాద్, తొలికొండ శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

*బోనకల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని బోనకల్ అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఓ బాలత్రిపుర సుందరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నపిల్లలతో కలిసి బతుకమ్మలు అలంకరించి పూజలు నిర్వహించారు. ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. బాలికలకు పలు విలువైన సూచనలు చేశారు. వారి హక్కులు, చట్టాల గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు, సంపూర్ణ సమతుల్య ఆహారం, ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత, రక్తహీనత, చదువు, మానవ అక్రమ రవాణా, మంచి అలవాట్లు అలవర్చుకోవడం వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లు 1098, 112, 181 గురించి బాలికలకు అవగాహన కల్పించారు. హ్యూమన్ ట్రాఫికింగ్ బాధితులు 100తో పాటు పైన సూచించిన నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల సేవలు ఉపయోగించుకోవాలన్నారు.




# భద్రాద్రి దేవస్థానంలో ప్రారంభమైన శరన్నవరాత్రి మహోత్సవాలు

**-తొలిరోజు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన లక్ష్మీతాయారమ్మవారు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం శరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారు తొలిరోజు ఆదిలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ముందుగా అర్చకస్వాములు అమ్మవారి అభిషేకం నిర్వహించి ఆదిలక్ష్మి అలంకరణ గావించారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో అమ్మవారిని ఆశీనులను చేసి చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించి తన్మయత్వంతో పులకరించిపోయారు. ఆదిలక్ష్మి అలంకారాన్ని పురస్కరించుకుని అయోధ్యకాండ పారాయణం చేశారు. అనంతరం అర్చకస్వాములు ఆదిలక్ష్మి అలంకారం విశిష్టతను వివరించారు. లక్ష్మ అంటే గుర్తు అని అర్థమని, భగవంతుని గుర్తించడానికి ప్రధాన లక్షణమే అమ్మకు లక్ష్మీ అని పేరు అని, వేద వేదాంతాలలో కీర్తించబడిన భగవంతుని తత్వాన్ని లక్ష్మీ అమ్మ ద్వారానే గుర్తించడంతో అమ్మకు లక్ష్మీ అని పేరు సార్థకమైందని అన్నారు. అలా భగవంతుని గుర్తించడానికి ఆలంబమైన లక్ష్మీ తత్వాన్నే ఆదిలక్ష్మి అంటారని, ఈమె చతుర్భుజాలతో రెండు చేతులతో



పద్మాలను ధరించి వరద అభయ హస్తాలతో విరాజిల్లుతుందని వివరించారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 5.30 గంటల నుంచి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన, మహామంత్రపుష్పం, ప్రసాద గోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం 7 గంటల నుంచి 8.30 గంటల వరకు శ్రీరామయణ ప్రవచనాలను చేశారు. రాత్రి 7.30 గంటల నుంచి 8.30 గంటల వరకు శ్రీవారి తిరువీధి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఉపాధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ విద్యాచందన

**-ఉపాధి హామీ పథకంలో నాటిన పండ్ల మొక్కలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) విద్యాచందన శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించే ఉపాధి హామీ పథకం ద్వారా నాటిన పండ్ల మొక్కలను వివిద పనులను పరిశీలించారు. తొలుత దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామపంచాయతీకార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈజీఎస్, పనుల ప్రణాళిక తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆమె సుబ్బారావుపేట గ్రామపంచాయతీలోని కుర్సం నారాయణ రైతుకు సంబంధించిన ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్‌లో నాటిన బాండ్ కొకొనెట్ ప్లాంటేషన్, మునగతోటలను పరిశీలించారు. అదే రైతు పొలంలో నాటిన శీతాఫలం, జామ, మామిడి మొక్కలను పరిశీలించి రైతుతో ముఖాముఖి మాట్లాడారు. రైతు పొలంలోని ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన ఫారం పాండ్‌ను పరిశీలించి దాంట్లో వేసిన చేపల పరిస్థితిని, చేపల రకాల గురించి రైతుతో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈ కారన్రకమంలో ఏపీవో సుకన్య, ఈసీ అప్పారావు, డీఏలు అనిత, కృష్ణయ్య, ఎఫ్ఏ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకుడు

**-చికిత్స పొందుతున్న పేద మహిళకు రక్తదానం చేసిన బత్తుల శోభన్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒక పేద ఆదివాసీ మహిళకు రక్తదానం చేసి మానవత్వం చాటిన కాంగ్రెస్ నాయకుడు దుమ్ముగూడెం మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబును పలువురు అభినందిన్నున్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న ఎల్.ఎన్.రావుపేట గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ మహిళ మడకం రాధ ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెకు అత్యవసరంగా బీ పాజిటివ్ రక్తం ఎక్కించాలని వైద్యుల సూచనల మేరకు కుటుంబసభ్యులు, బంధువులు రక్తదానం చేసే వారి కోసం వెతుకుతుండగా సమాచారం తెలుసుకున్న దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామానికి చెందిన బత్తుల శోభన్‌బాబు ఆ మహిళకు శుక్రవారం రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం తమ పుట్టిన రోజున రక్తదానం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిదని ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తకు తెలిపారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు, పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్ కూరగాయల వర్తకసంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీకనకదుర్గ అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కాగా మండపం వద్ద ప్రతి రోజు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషం. రెండవ రోజైన శుక్రవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సిరి సంపదలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. అర్చకస్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం అనేకమంది భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జీ.వీన్యా అధ్యక్షతన బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, కళాశాల మహిళా లెక్చరర్లు, అధ్యాపకులు మహిళా బోధనేతర సిబ్బంది, అందరూ కలిసి వేడుకలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. విద్యార్థినిలు, అధ్యాపకురాళ్ళు, నాన్ టీచింగ్ స్టాఫ్‌లు బతుకమ్మ తిరుగుతూ ఆటపాటలతో అలరించారు. కళాశాల ప్రాంగణంలో గల సరస్వతి దేవి విగ్రహం వద్ద కళాశాల ప్రిన్సిపల్ చిన్యా పూలమాల వేసి అలంకరించారు. ఈ సందర్భంగా చీన్యా మాట్లాడుతూ .. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ప్రతి రూపం, బతుకమ్మ సంబురాలు ఘనంగా తెలంగాణ ఆడపడుచులు ప్రపంచంలో నలుమూలల్లో బతుకమ్మ సంప్రదాయాలను అట్టహాసంగా నిర్వహిస్తారని, ఈ తరుణంలో కళాశాలలో బతుకమ్మ జరుపుకోవడం, సంతోషంగా ఉందని అన్నారు. ఏజీఎంవో సీ.హెచ్.నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవో జీ.శ్రీనివాస్, సీనియర్ అధ్యాపకులు ఎన్.ఎస్.కుమార్, పీ.వీ.ఎస్.ఎన్.మూర్తి, కొండా ముకుందం, లైబ్రరీయన్ పద్మావతి, సాహితి, నరేష్, జరీనా, భాను, శివ, ప్రసాద్, రేష్మ, లక్ష్మి దీపిక, రమేష్, దివ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉమా, ఆదిలక్ష్మి, లక్ష్మయ్య, సాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీసీసీ కార్మికుల పక్షాన పోరాడేది సీఐటీయూ మాత్రమే

**-సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.బీ.నర్సారెడ్డి**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : జీసీసీ కార్మికుల సమస్యలపై పోరాడేది ఒక సీఐటీయూ మాత్రమే అని ఆ సంఘం పట్టణ కన్వీనర్ ఎం.బీ.నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం జీసీసీ హమాలీ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి తమ వేతన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంలో జరుపుకున్న విజయోత్సవాల్లో భాగంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.బీ.నర్సారెడ్డి వారి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. జీసీసీ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా ఈ రోజున కార్మికులందరికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించబడిందని, పీఎఫ్ఈఎస్ఐ సౌకర్యం కోసం అనేకసార్లు ధర్నాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేసిన ఫలితంగా మూడవ తేదీన హైద్రాబాద్ కమిషనర్ కార్యాలయంలో వేతన ఒప్పందం కుదిరిందని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో కార్మిక చట్టాలను కోడ్‌లుగా మార్చిన విధానాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో రద్దయ్యేదాక పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ హమాలీ నాయకులు సుబ్రహ్మణ్యం, ప్రసాద్, లోకేష్, ముక్తేశ్వరరావు, శేషు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం చెరువు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం

- చెరువు సుందరీకరణ, అభివృద్ధికి రూ.8.50 కోట్లు మంజూరు
- ప్రతీ ఎకరానికి పంట నీరు అందిస్తాం
- చేపపిల్లల పంపిణీ

కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం, అక్టోబర్ 4 - (ప్రభాతవార్త): సింగభూపాలెం చెరువు అభివృద్ధికి, సుందరీకరణ కోసం రూ.8.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం, సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో ప్రభుత్వం నుంచి వందశాతం ఉచితంగా ఒక లక్ష చేప పిల్లలను వారి చేతుల మీదుగా చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ... సింగభూపాలెం చెరువు కాకతీయుల నాటి పురాతనమైన చెరువని, ఈ చెరువు ఆధారంగా వేలాది మంది రైతులు ఉపాధి పొందుతున్నారని అన్నారు. సీతారామాసాగర్ నీటి ద్వారా ఈ ప్రాంతంలో 2 వేల ఎకరాలు , నియోజకవర్గంలో మొత్తం 25 వేల ఎకరాల సాగునీరు అధనంగా అందించడం కోసం కృషి జరుగుతుందన్నారు. ఎట్టి పరిస్థితిలో జిల్లాను, కొత్తగూడెం నియోజకవర్గాన్ని వదిలి సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఇతర ప్రాంతాలకు వెళ్లనీయమన్నారు. రైతులకు నీటి వసతి చాలా ప్రధానమైందని, రెండు పంటలకు నీరు అందించడం కోసం సీఎం నీటిపారుదల శాఖ మంత్రులతో మాట్లాడి నియోజకవర్గం మొత్తం నీటి సమస్యలు లేకుండా చెరువులు, కాలువల అభివృద్ధి కోసం నిధులు మంజూరు కృషి చేస్తున్నామని, కాలువలు అభివృద్ధి కోసం సుమారు వంద కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే టెండర్లను పిలవడం జరుగుతు ఒదన్నారు. సుజాతనగర్ మండలంలోని సుజాతనగర్, నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, లక్ష్మీదేవిపల్లి, పంచాయతీలను కార్పోరేషన్‌లో విలీనం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ వల్ల ఎవరికీ ఎలాంటి నష్టం జరగదని, మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, నాగసీతారాములు, మండె వీరహన్మంతరావు, మత్స్యశాఖ అధికారి డీడీ ఖదీర్ అహ్మద్, మత్స్యశాఖ అదికారి ఇంతియాజ్, బుచ్చన్న, ఇరిగేషనర్ ఈఈ అర్జున్, డీఈ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ కూచిపూడి నాగరాజు, ఎంపీఓ శ్రీనివాస్, ఏవో నర్మదా తదితరులు పాల్గొన్నారు.




## పదిరూపాయల బిళ్లలపై అపోహలొద్దు: మేనేజర్ ఈశ్వరరావు

రుద్రంపూర్, అక్టోబర్ 4 - (ప్రభాతవార్త):



పది రూపాయల బిళ్లలపై అపోహలు వద్దని రుద్రంపూర్ ఎస్‌బీఐ మేనేజర్ ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం బ్యాంకు ఆవరణలో ఖాతాదారులకు అవగాహన కల్పించారు. కొత్తగూడెం రీజినల్ మేనేజర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు పది రూపాయల కాయిన్స్‌పై ఖాతాదారులకు, వర్తక వ్యాపారులకు, చిరు వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నామని, చిరువ్యాపారులు కానీ, చిల్లర వ్యాపారులు కానీ పది రూపాయల కాయిన్స్ తీసుకోవాలని, ఎవరు తిరస్కరించవద్దని, మార్కెట్‌లో కాయిన్స్ చెల్లడం లేదని చెప్పకూడదన్నారు. ఎందుకంటే బ్యాంకులో కాయిన్స్ తీసుకోవడం జరుగుతుందని, దీనిపై ప్రజలు అపోహలు పడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వెంకన్న, క్యాషియర్ శశిప్రీతం, అకౌంటెంట్ వరుణ్, సాయి, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు నిర్వహించే భక్తులకు పోలీసుల విజ్ఞప్తి

పాల్వంచ టౌన్, అక్టోబర్ 4 - (ప్రభాతవార్త):



పాల్వంచ మండల వ్యాప్తంగా దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజులు బతుకమ్మ సంబురాలు నిర్వహించే ఆడపడుచులకు పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీసు అదికారుల ఆదేశాల మేరకు పాల్వంచ మండల వ్యాప్తంగా నవరాత్రులను పురస్కరించుకొని వేడుకలు జరుపుకునే భక్తులకు సూచనలు చేశారు. బతుకమ్మ నిమజ్జన సేమయంలో వాగులు, వంకలు, కుంటలు, చెరువులు, పరిసర గోదావరి ప్రాంతాలకు వెళ్లినప్పుడు చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలి. దసరా సెలవులు రావడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులకు, వారి పిల్లలకు ఇక్కడి నీటి ఎద్దడి పరిస్థితి తెలవు. కాబట్టి వారి పట్ల ఒకింత జాగ్రత్త వహించడం మంచిది. దసరా ఉత్సవాలు నిర్వహించే కమిటీల ఆధ్వర్యంలో తగు జాగ్రత్తలతో ప్రభుత్వం సూచించిన నిమజ్జన ఘాట్ల వద్దనే నిమజ్జనం జరిగేలా చూసుకోవాలి. ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా చూసుకోవాలి.

## రామగుండంలో థర్మల్‌ప్లాంట్‌ను టీజీజెన్కో మాత్రమే చేపట్టాలి

పాల్వంచ, అక్టోబర్ 4 - (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్‌ను సింగరేణి జాయింట్ వెంచర్ కాకుండా కేవలం టీజీజెన్కో ఆధ్వర్యంలో మాత్రమే కట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనియన్లు, అసోసియేషన్లు కలిసి తెలంగాణ రాష్ట్ర పవర్ ఎప్లాయీస్ జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం నిరసన తెలిపారు. జేఏసీ రాష్ట్ర చైర్మన్ సాయిబాబు, వైస్ చైర్మన్ ఎంఏ వజీర్‌లు మాట్లాడుతూ... జెన్కోలో నిపుణులైన ఇంజనీర్లు, ఇతర ఉద్యోగులు ఉన్నారని, వారిని కాదని కేవలం ప్రైవేట్ వారికి ప్లాంట్లు అప్పజెప్పాలన్న ఉద్దేశంతో రామగుండం ప్లాంట్‌ను సింగరేణి చేత జాయింట్ వెంచర్ అంటున్నారని, ఈ నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితిలో టీజీజెన్కో ఉద్యోగులు ఒప్పుకోరని తెలిపారు. రామగుండం ప్లాంట్ కట్టబోయే స్థలం కూడా జెన్కో దేనని సింగరేణితో ఇతర కంపెనీలతో జాయింట్ వెంచర్లు చేయడం జెన్కో మనుగడ ఉండదని అన్నారు. నాయకులు మంగీలాల్, సుధీర్, బ్రహ్మాజీ, మహేష్, గిరిధర్, సీతారాంరెడ్డి, రాజేందర్, మజీద్, రాధాకృష్ణ, కోటేశ్వరరావు, రామారావు, నరసింహారావు, లక్ష్మీ, కీర్తి, పావని, శ్రీపాల్‌రెడ్డి, ఉపేందర్, లక్ష్మణ్, సయ్యద్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు, ఇతర అవసరాలకు ఒకే కార్డు

డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే జారె

ములకలపల్లి, అక్టోబర్ 04 (ప్రభాతవార్త):



సంక్షేమ పథకాలు, ఇతర అవసరాలకు అన్నింటికి ఒకే కార్డ్ కింద తీసుకువస్తూ ప్రతీ ఒక్కరికి ప్యామిలి డిజిటల్ కార్డులను అందజేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ప్యామిలి డిజిటల్ కార్డు సర్వేను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు. మండలంలోని ముత్యాలంపాడు పంచాయతీ జరుగుతున్న సర్వేను జారె, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌లు శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. అన్ని రకాల సంక్షేమ పథకాలకు ఈ కార్డు ఉపయోగ పడుతుందని అన్నారు. రేషన్, ఆరోగ్య, సంక్షేమ పథకాలు అన్నింటిని ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపంలో అందించే విధంగా వీటిని రూపొందించారన్నారు. అంతేకాకుండా లబ్దిదారులు ఎక్కడైనా రాష్ట్రంలో రేషన్, ఆరోగ్య సేవలు పొందే అవకాశం ఉందన్నారు. కార్డు జారీ అయిన అనంతరం ఏ సమయంలోనైనా మార్పులు, చేర్పులు చేసుకునే విధంగా అవకాశం కల్పించారన్నారు. ఆధార్‌కార్డులాగా యూనిక్ ఐడి నెంబర్ ఉంటుందని అన్నారు. ఒక కుటుంబానికి ఒక యూనిట్‌గా పరిగణించి కుటుంబానికి ఒకే కార్డు కుటుంబ సభ్యులకు ఒక ఐడి నెంబర్ జారీ చేస్తారని, ముగ్గురు లేదా నలుగురు స భ్యులతో ఒక బృందం ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తారని అన్నారు. వీరిపై తహశీల్దార్, ఎంపిడిఓ పర్యవేక్షణ చేస్తారని అన్నారు. కుటుంబంలో మహిళ పేరును హెడ్ ఆఫ్ ది ఫ్యామిలీగా పరిగణిస్తారని, కుటుంబంలో ఒకరికి పర్సనల్ ఐడి జారీ చేస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో జారె పాల్గొన్నారు.

**కలెక్టర్,ఎమ్మెల్యేలకు డబుల్‌బెడ్‌రూమ్ గృహ వాసుల వినతి:** మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు మా డబుల్ బెడ్ రూమ్ గృహాలు కురుస్తున్నాయని వినతిచేసుకున్నారు. గత ప్రభుత్వం మాకు 20 గృహాలు ఇచ్చారని అవి ప్రస్తుతం పూర్తిగా కురుస్తున్నాయని అన్నారు. సంబంధిత అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదంటూ వారి దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సుమ, తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపిఓ లక్ష్మయ్య, ఆర్ఐ భద్రు, ఎఇలు సురేష్ కుమార్, వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో బాల్‌బ్యాడ్మింటన్, కబడ్డీ పోటీలు

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 4 - (ప్రభాతవార్త):



సింగరేణి వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్పోరేషన్ ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం కార్పోరేట్, ఏరియాలోని ఉద్యోగులకు స్థానిక ప్రకాశం స్టేడియంలో ఏరియా స్థాయి కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ మాట్లాడుతూ... కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉద్యోగులు కంపెనీ స్థాయిలోనే కాకుండా కోలిండియా స్థాయిలో కూడా పతకాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం జరిగిన పోటీల్లో కబడ్డీలో ఏరియా జట్టు విజేతగా నిలిచింది. బాల్‌బ్యాడ్మింటన్‌లో కార్పోరేట్ జట్టు విజేతగా నిలిచింది. వీరిని ఈ నెల 22, 23 తేదీల్లో ఆర్జీ1 ఏరియాలో జరిగే కంపెనీస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నుంచి రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ నుంచి పీతాంబరరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ ఎంసీ పాస్‌నెట్, కో ఆర్డినేటర్ ఏపీ రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించిన జారె

ములకలపల్లి, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని మూకమామిడిలో నూతనంగా నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ స్కూల్ భవనాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శు క్రవారం పరిశీలించారు. ఈ క్రమంలో గతంలో వచ్చిన సందర్భంలో పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించినా ఇంత వరకు పనులు పూర్తి కాకుండా పనుల జాప్యం, అసంపూర్తి నిర్మాణాలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలరోజుల లోపు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయనతో పాటు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి బస్తాల కట్ట కోసం రూ.6 లక్షల నిధులు మట్టిపాలు

## - నిర్లక్ష్యం నీడలో అధికారులు
## - బిల్లుల నిలిపివేయాలని అన్నదాతల ఆగ్రహం





<u>*చంద్రుగొండ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:*</u>
మండలంలోని వెంగళరావు ప్రాజెక్టు కింద 2500 ఎకరాలు నుంచి 3 వేల ఎకరాలు వరకు వరి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న అన్నదాతలు గత మూడు సంవత్సరాల క్రితం ప్రాజెక్టు అలుగు గండిపడి ప్రాజెక్టులో ఈరు నిల్వలేక వరి సాగు తగ్గిపోవడమే కాకుండా ఆ ప్రాజెక్టుని నమ్ముకొని గిరిజన సొసైటీ సభ్యులు వంద కుటుంబాలు పైగా ఆ ప్రాజెక్టులో చేపలు పట్టుకొని జీవిస్తున్న వారి జీవనం కోల్పోయి తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్నదాతల కళ్ల నీళ్ల తుడిచేందుకు గత ప్రభుత్వం. అయితే ప్రస్తుత ప్రభుత్వం తాత్కాలిక పనుల కోసం లక్షల్లో మంజూరు చేసి పనులను కాంట్రాక్టర్‌కు అప్పజెప్తే ఆ కాంట్రాక్టర్లు కమీషన్‌కు కక్కుర్తి పడి ఎలాంటి అనుబవం లేని ప్రైవేట్ ‌్యక్తులకు అప్పజెప్తే వారు ఆ పనులను మసి పూసి మారేడు కాయ చేస్తున్నారు. అందులోనే బాగంగా గత నెలలో వెంగలరావు ప్రాజెక్టు అలుగు మరమ్మతులు గాను అత్యవసరంగా పనుల నిమిత్తం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదరా బాదరా ఆరులక్షల నిధులు మంజూరు చేసి అధికారులను దగ్గరుండి పనులు చేఉయించి అన్నదాతలను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేస్తే అదికారులను కాంట్రాక్టర్ ఏ మాయ చేశాడో తెలీయదు కానీ అదే గ్రామానికి చెందిన ఎలాంటి అనుభవం లేని వ్యక్తికి ఇచ్చి తను వాటా తీసుకొని చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. ఆ చోట కాంట్రాక్టర్ సరిగా పనులు చేయకపుఓవడంతో రెండు దఫాలుగా వరద ప్రవాహానికి వేసిన మట్టి బసేత్తలు కొట్టుకుపోయినట్లు తెలపడం ఆశ్చర్యాన్ని గురి చేస్తుంది. మట్టి బస్తాల కట్టపై మాయ జరుగుతున్నట్లు ప్రభాతవార్తకు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి చూడగా చిరిగిపోయిన బస్తాల్లో మట్టిని నింపి వేస్తూ దర్శనమిస్తున్నారు. అక్కడే ఉన్న ఆ కాంట్రాక్టర్‌ని ఇప్పటి వరకు ఎంత మేరకు పనులు జరిగాయి.. ఎన్ని మట్టి బస్తాలు వేశారు అనే ప్రశ్నకు సుమారు పదివేలు లోపు బస్తాలను వేసినట్లు తెలపగా ఇదే విషయంపై సంబందిత ఏఈని సంప్రదించగా ఏకంగా 12 వేలు బస్తాలు వేసినట్లు తెలపడం చూస్తే మరింత ఆశ్చర్యానికి గురి చేసింది. మరింత లోతుకు వెళ్లి అక్కడే పనిచేస్తున్న కొందరిని అడుగగా అసలు 12 వేలు మట్టి బస్తాలు కాదు కదా అందులో సగం ఆరు వేల బస్తాలు కూడా వేయలేదంటూ వారితో పాటు చుట్టుపక్కల వారు చెప్పుకొస్తున్నారు. మీరు నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులోనే ఉన్న నీరు వృధాగా పోవడంతో ఆయకట్టు దిగువ ఉన్న అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పనులు త్వరగా పూర్తి చేసి దిగువ ఉన్న పొలాలకు నీరు అందించకపోతే ఇప్పటి వరకు పెట్టిన పెట్టుబడి, దిగుబడి రాక పూర్తిగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో పనులను పరిశీలించిన తర్వాతనే ఇల్లులు చెల్లించాలని, అప్పటి వరుక బిల్లులు నిలిపివేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

### *- గిరిజన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది: లక్ష్మయ్య, గిరిజన సొసైటీ అధ్యక్షుడు*



ఇదిలా ఉండగా ప్రాజెక్టుని నమ్ముకొని జీవనం సాగిస్తున్న గిరిజన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. పనులను త్వరగా చేయకపోవడంతో రెండు టన్నులకు పైగా చేపలు అదే విధంగా చేపలు పట్టేందుకు నెట్టు వలలు 30 కేజీలు ఖచ్ వలలు, 60 కేజీలు, 6 తెప్పలు వరదకు కొట్టుకుపోయి ఇప్పటికే లక్షలు నష్టపోయాం. అధికారులకు ఎంత మొరపెట్టుకుంటున్నా మమ్మల్ని పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే కాక ప్రాజెక్టును సైతం గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నారు. అధికారులకు చెప్పినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

# వైభవంగా 'సింగరేణి' బతుకమ్మ సంబురాలు...

## - విజేతలకు బహుమతులు అందజేత

<u>*కొత్తగూడెం సింగరేణి, - ప్రభాతవార్త:*</u>
సింగరేణి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రాత్రి జరిగిన బతుకమ్మసంబురాలు అంబరాన్నంటాయి. కార్పోరేట్ పరిధిలోని అన్ని డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు వైభవంగా బతుకమ్మలు ఆడిపాడి సందడి చేశారు. ముఖ్య అతిదిగా సీఎండీ బలరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులతో కలిసి ఆయన కూడా బతుకమ్మ ఆడారు. అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా బతుకమ్మలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇంత మంది ఉద్యోగినులు ఒక్కచోట చేరి సందడిగా ఆడిపాడటం చాలా సంతోసంగా ఉందని అన్నారు. తెలంగాణ ఆడపుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ముద్ద పప్పు



బతుకమ్మను నిర్వహించుకుంటున్నామని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు



అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు డి.సత్యనారాయణరావు, జి.వెంకటేశ్వరరెడ్డి, హరిణి సత్యనారాయణ, సునీతా వెంకటేశ్వరరెడ్డి, జీఎంలు కవితా నాయుడు, సీఎంవోఏఐ కార్పోరేట్ ప్రెసిడెంట్ విజయభాస్కర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్, డీవైపీఎంలు శివకుమార్, జీకే కిరణ్‌కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో బహుళ ప్రయోజనాలు

## - సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలి

<u>*పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:*</u>
ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం పట్టణ పరిఇలోని బొల్లోరుగూడెం 10వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన డిజిటల్‌కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రారంభించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలును సులభతరం చేసేందుకు డిజిటల్ కార్డు దోహదపడుతుందని, ఇంటింటి సర్వే చేస్తున్న అధికారులు ఉద్యోగ, ఉపాధి రీత్యా ఇంటి వద్ద లేని వారి కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. న్ స్టేట్ వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, రైతుబీమా, రైతుభరోసా, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ లాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు 30 శాఖలు 30 రకాలుగా సమాచారం సేకరించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని,



అలా కాకుండా అర్హులైన వారందరికీ ఒకే కార్డు ద్వారా ఈ సేవలు పొందడానికి వీలుగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

# పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత కల్యాణలక్ష్మీ

## - 66 మంది లబ్దిదారులకు చెక్కుల పంపిణీ



<u>*కొత్తగూడెం, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:*</u>
ఆడపిల్లలను కన్న పేద కుటుంబాలకు రాష్ట్ర పభ్రుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ఆర్థిక భరోసా అని, పథకంతో ఆడపిల్లలు సగౌరవంగా మెట్టింట్లో అడుగుపెడుతున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పతకం కింద మున్సిపాలిటీ, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లిలో ఎంపికైన 66 మందికి రూ.66,07,656 విలువ గల చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ... ఆడబిడ్డలకు వివాహాలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ ఆసరాగా నిలుస్తుందని, ఆడపిల్లల జీవితాలకు భరోసా కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ, తహసీల్దార్‌లు పుల్లయ్య, కృష్ణ, కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# జీఎంను కలిసిన ఐఎన్‌టీయూసీ నేతలు

<u>*రుద్రంపూర్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:*</u>
ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ నేతృత్వంలో ఏరియా జీఎంను పీవీ కాలనీలో సమస్యలపై కలిసి వినతి పత్రాన్ని అందించారు. జీఎం సానుకూలంగా స్పందించి పీవీ కాలనీలో కమ్యూనిటీ హాల్, సెక్యూరిటీ ఓవర్ హెడ్ లైటింగ్, ఇతర మౌలిక వసతులు కల్పించి త్వరలో మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు. పీవో ప్రహ్లాద్‌కు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, రామారావు, నాగేశ్వరరావు, బాలాజీ, కోటేశ్వరరావు, సమ్మయ్య, కుమార్, రాజేశ్వరరావు, మురళి, యూసుఫ్, అంబ్రోస్, శ్రీధర్, డేవీడ్‌రాజులు పాల్గొన్నారు.

# సీఎండీని సన్మానించిన రజాక్



<u>*రుద్రంపూర్, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:*</u>
విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన సింగరేణి సీఎండీ బలరాంను ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. సత్తుపల్లి పర్యటనకు వచ్చిన సీఎండీని శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్‌వోసీ, జేవీఆర్ సీహెచ్‌పీ, కిస్టారం ఓసీ ఏఐటీయూసీ బృందాలు పాల్గొన్నారు.

# బతుకమ్మ చుట్టూ రాజకీయం

**- భీమవరం గ్రామంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య వివాదం**

**- పంచాయతీ ఆఫీస్ కేంద్రంగా పంచాయతీ**



*మధిర అక్టోబర్ 04, ప్రభాతవార్త*

: తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిబింబంగా ప్రభుత్వ స్థలంలో దాతల సహకారంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనంలో కొనసాగుతున్న బతుకమ్మ పండుగ వేడుకలు ఈ గ్రామంలో రాజకీయ ఆధిపత్యాలకు వేదికగా మారింది. గత ప్రభుత్వ కాలంలో ప్రోటోకాల్ పాటించని అంశం పరోక్షంగా ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారిందని ప్రచారం జరుగుతుంది. నాడు ఆధిపత్యం వహించిన టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నేడు కాంగ్రెస్ పార్టీపై ఫిర్యాదులు చేస్తూ పోలీసులను అధికార యంత్రాగాన్ని విమర్శనాస్త్రాలుగా మార్చడం కొసమెరుపు.

తెలంగాణ రాష్ట్ర పండుగగా తెలంగాణ పల్లెల్లో కొనసాగుతున్న బతుకమ్మ పండుగ వేడుకలు ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో రాజకీయ ఆధిపత్యానికి వేదికగా మారింది. ఈ నెల రెండు నుండి ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు ఎప్పటిలాగే గ్రామంలో మహిళలు ఆడి పాడేందుకు సిద్ధమయ్యారు. గ్రామంలోని పంచాయిా కార్యాలయంలో , సాయిబాబా ఆలయం వద్ద, ఇతర కూడళ్లలో ప్రతి ఏడాది మహిళలు బతుకమ్మను కొలువడం ఆడిపాడడం జరుగుతున్నది. కాగా గ్రామంలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం ఆవరణలో గతేడాది వరకు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పీటీసి కవిత, గ్రామానికి చెందిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకుల ఆధ్యర్యంలో మహిళలు బతుకమ్మను ఆడడం చేస్తూ వస్తున్నారు. ఈ కార్యాలయానికి సంబంధించిన భూమితో పాటు భవన నిర్మాణానికి సంబంధించిన భూమితోపాటు భవన నిర్మాణానికి సంబంధించి ఎన్నారైలుగా ఉన్నవారు దాతలుగా ఉన్నారు. వీరు మాజీ జెడ్పీటీసీకి బంధువులుగా ఉండడంతో ఈ భవన నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించే కార్యక్రమంలో ఆనాడు స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కను కనీసం పిలువకపోవడంతో పాటు ప్రారంభ సూచికగా ఉన్న శిలా ఫలకంపై ఆయన పేరును కూడా ఏర్పాటు చేయకపోవడం జరిగింది. ఆనాడు దీనిపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అధికార పార్టీలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు ఇది తమ స్వంత స్థలమని తాము దానంగా ఇచ్చిన దానికి ప్రత్యేకంగా ఎవరిని ఆహ్వానించాల్సి న అవసరం లేదంటూ బహిరంగ విమర్శలు చేయడం జరిగినట్లు తెలిసింది. కాగా ఆ తర్వాత జరిగిన పరిణామాల క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం మధిర శాసనసభ్యులుగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎంగా కొనసాగుతుండడం తెలిసందే. ఈ కార్యక్రమంలో ఈ క్రమంలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఆలోచనలతో గ్రామపంచాయతీ కార్యలయంకు సంబంధించి ఎటువంటి ప్రైవేట్ కార్యక్రమాలు వేడుకలు నిర్వహించరాదని నిర్ణయం తీసుకోవడం అనధికారికంగా జరగగా, దీనిని గడిచిన వారం రోజుల క్రితంపంచాయతీ కార్యదర్శి నోటీస్ బోర్డ్‌లో నోటీసు అంటించడం జరిగింది. అయితే ఈ నెల రెండున బతుకమ్మ పండుగ తొలిరోజు వేడుకలను ఎప్పటిలాగే మాజీ జెడ్పీటీసీ కవిత ఆధ్వర్యంలో కొంతమంది మహిళలు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆడేందుకు వెళ్లడం, దీనిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళలు అడ్డుకోవడం వంటి అంశాలు చోటుచేసుకోవడం కొంత వివాదానికి వాగ్వాదానికి కారణమైంది. విషయాన్ని తెలుసుకున్న ఎర్రుపాలెం పోలీసులు గ్రామానికి చేరుకొని వివాదాన్ని పరిష్కరించే దిశగా పంచాయతీ కార్యాలయంలో ఎవరు బతుకమ్మ ఆడవద్దని చెప్పడం చేశారు. దీన్ని తప్పుగా భావించిన కవిత నేతృత్వంలోని మహిళలు రోడ్డుపై బతుకమ్మనాడుతూ తెలంగాణలో బతుకమ్మ ఆడేందుకు ఆటంకాలు నిబంధనలా అంటూ సోషల్ మీడియా వేడికగా ప్రచారానికి తెర తీశారు. టిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి పంచాయతీ కార్యాలయంలో బతుకమ్మను ఆడుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై కలెక్టర్ స్థానిక అధికారులకు ఆదేశాలిస్తూ జరిగిన సంఘటనపై వివరణ కోరినట్లు తెలిసింది. అయితే ప్రశాంతంగా జరగాల్సి న బతుకమ్మ వేడుకలను కావాలని రాజకీయం చేసేందుకు జరుగుతున్న చర్యలపై పోలీసుశాఖ రెవిన్యూ అధికారులు జిల్లా కలెక్టర్‌కు సీపీ కి సమాచారం అందించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా గ్రామంలో జరుతున్న పరిణామాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని, డిప్యూటీ సీఎంని విమర్శిస్తూ, తెలంగాణలో బతుకమ్మ ఆడేందుకు నిర్భంధాలంటూ పత్రిక ప్రకటనలు విడుదల చేయడం దాని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రతిగా ప్రకటన విడుదల చేయడం గమనార్హం. బతుకమ్మ వేడుకలను నిర్వహించుకునేందుకుగాను గ్రామంలో అనేక వేదికలు ఉన్నాయని ప్రత్యేకించి తమ సొంత స్థలంగా పంచాయతీ కార్యాలయంలోనే బిఆర్ఎస్ వర్గానకి చెందిన వారు ఆడాలనుకోవడం కావాలని వివాదాన్ని సృష్టించడమేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గడిచిన కాలంలో కేవలం ఒక వర్గానికి మాత్రమే పంచాయతీ స్థలం బతుకమ్మ ఆటకు వేదికగా ఉన్నదని ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనంలో ఉన్నదని దీనిలో వివాదాలకు తావివ్వకుండా ఎవరికి ఆడేందుకు అవకాశం లేకుండా ముందస్తుగానే పంచాయతీ కార్యదర్శి ప్రకటించారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డితో పాటు నాయకులు పేర్కొనడం గమనార్హం. ఓడలు బండ్లు, బండ్లు ఓడలవుతాయన్న నానుడికి అద్దం పట్టేలా గ్రామంలో గత ఏడాది వరకు గులాబీ నాయకుల ఆధిపత్యం కొనసాగగా, పదేళ్లుగా జరిగిన అవమానకర సంఘటనలపై ప్రతీకారంగా ప్రస్తుతం అధికార పార్టీ వ్యవహరించడం జరుగుతుంది. టీ కప్పులో తుఫాన్ లాంటి ఈ ఆధిపత్యపు వ్యవహారాలు గ్రామాలలో సర్వసాధారణమని దీనిని భూతద్దంలో చూపడం ప్రచారాలు చేసుకోవడం సరైనది కాదంటూ గ్రామానికి చెందిన పలువురు పెద్దలు పేర్కొనడం వివాదంలో నెలకోన్న ఆంతర్యాన్ని వెల్లడిస్తుంది. బతుకమ్మ పండుగ ఆడపడచుల అడుగుల సవ్వడులతో చేతుల చప్పట్లతో ఆడిపాడుతూ ప్రకృతి ప్రసాదిత పుష్పాలతో అలంకరించిన అమ్మవారి స్వరూపంగా కొలుచుకునే ఈ వేడుకను రాజకీయాలలో పావుగా చేయడం కంటే ఐక్యంగా అందరితో కలిసి పది రోజులు వేడుకను ఆనందోత్స వాల నడుమ జరుపుకుంటే గ్రామానికి మేలని, ఇది రాజకీయ నాయకులు గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.

# మధిర 17వ వార్డులో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే



*మధిర అక్టోబర్ 04, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేసేందుకు కుటుంబ సర్వే నిర్వహణకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా చింతకాని మండలం, సీతంపేట గ్రామము మధిర మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డును ఎంపిక చేశారు. ఈ వార్డులో మొత్తం 170 కుటుంబాలు ఉన్నాయి. ఈ రోజు ఆ వార్డులో తహశీల్దార్ రాంబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ షఫీ ఉల్లా ఇతర అధికారుల టీం సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం ఆర్డిఓ గణేష్, క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనలు డిజిటల్ కార్డుకు సంబంధించి తీసుకోవాల్సి న వివరాల విషయమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక ఇంటికి సంబంధించిన వివరాలతో కూడిన నివేదికతో ఫ్యామిలీ డిజిటల్ కార్డును ప్రభుత్వం తయారుచేసి అందించనుందన్నారు. దీనిలో భాగంగానే రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, హెల్త్ ఇతర సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నదన్నారు. తప్పనిసరిగా ప్రతి కుటుంబ సభ్యులు వారి వారి వివరాలను సంబంధిత సర్వే అధికారులకు సర్వే సందర్భంగా అందజేయాలని అధికారులు పేర్కొన్నారు. ఈ తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ఈ నెల 7 వరకు కొనసాగనున్నదని ప్రతి ఒక్క కుటుంబం తప్పనిసరిగా అందుబాటులో ఉండి వివరాలు అందజేయాలని అధికారులు కోరారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## బిజెపి దేశానికి అత్యంత ప్రమాదకరం



*బోనకల్, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

బిజెపి మతోన్మాదుల పార్టీ అని దీని వల్ల దేశానికి అత్యంత ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు విమర్శించారు. మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో సిపిఎం తూటికుంట్ల గ్రామశాఖల మహాసభలు పాపినేని అప్పారావు అధ్యక్షతన శుక్రవారం జరిగాయి. తొలుత మహాసభల ప్రారంభ సూచికగా సిపిఎం సీనియర్ నాయకులు ముువ్వా వీరయ్య పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఇతర అమర వీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లర్పించారు.

అనంతరం జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ తూటికుంట్ల గ్రామానికి చెందిన తాళ్లూరు రత్తయ్య వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించారన్నారు. ఈ గ్రామానికి ఎంతో వీరోచిత పోరాట చరిత్ర ఉందన్నారు. అమెరికా ప్రపంచ వివిధ దేశాల మధ్య యుద్ధాలు సృష్టిస్తుందన్నారు. సీతారాం ఏచూరి మరణం భారత దేశ ప్రజలకు తీవ్ర నష్టమన్నారు. లౌకిక రాజ్యంగా మన దేశానికి బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలన అంటగడుతుందన్నారు. దీనివల్ల పౌరులు తీవ్ర నష్టమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొడుతుందని, ఈ చర్యలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

అనంతరం గ్రామశాఖ కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒకటో శాఖ కార్యదర్శిగా పాపినేని రమేష్, రెండోశాఖ కార్యదర్శిగా పాపినేని వెంకట్రావ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల చెర్వు కోటేశ్వరరావు, మధిర పట్టణ కార్యదర్శి పాపినేని రామనర్సయ్య, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోత్ పంతు, నోముల పుల్లయ్య, మాజీ ఎంపిపి కంకణాల సౌభాగ్యం, తూటికుంట్ల మాజీ ఎంపిటిసి గుమ్మ ముత్తారావు, శాఖ కార్యదర్శులు, జానకిపురం శాఖ కార్యదర్శి కుక్కల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చీటింగ్ కేసులో మహిళ అరెస్టు

*మధిర అక్టోబర్ 04, ప్రభాతవార్త :*

తన భర్త అక్కకు చెందిన బ్యాంకు ఖాతా నుండి ఆమెకు తెలియకుండా నగదును డ్రా చేసి వాడుకున్న కేసుకు సంబంధించి అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్సై ఎన్.సంధ్య తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర పట్టణం ముస్లిం కాలనీకి చెందిన ఖాజాబీ అనే మహిళ తన పొలం అమ్మిన రూ. 5లక్షలు, తన భర్త రిటైర్మెంట్ ద్వారా వచ్చిన మరో 20 లక్షలను బ్యాంకులో డిపాజిట్ చేసుకుంది. ఈమె అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఖాజాబీ సోదరుడు దస్తగిరి ఆయన భార్య ఖాసింబీలు బ్యాంకు ఖాతాను తమ ఫోన్ నెంబర్‌కు లింక్ చేయించుకొని ఫోన్‌ఫే ద్వారా ఖాజాబీ అకౌంట్లో ఉన్న డబ్బులను డ్రా చేసింది. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న ఖాజాబీ తాను మోసపోయానని ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని మధిర పట్టణ పోలీసులకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేసింది. ఆమె చేసిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించిన క్రమంలో ఏడాది ఆగస్టు మూడున దస్తగిరిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరచగా ఖాసింబీని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై సంధ్య తెలిపారు.

# భద్రాద్రిలో పెట్రేగిపోతున్న రౌడీయిజం

**-విచక్షణా రహితంగా దాడులకు తెగబడుతున్న వైనం**
**-పోలీసుశాఖను సైతం లెక్కచేయని మొండితనం**
**-ఏమిటా ధైర్యమంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజానీకం**
**-భయకంపితులవుతున్న సామాన్య ప్రజలు**

భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలో రౌడీ మూకలు ఆగడాలు పెచ్చుమీరిపోతున్నాయి. ఒకరికి మించి ఒకరు హద్దులు మీరి ప్రవరిస్తున్నారు. గంజాయి మత్తునా .. లేక రాజకీయ, పలువురు బడాబాబుల ప్రొద్భలం ఉంది.. ఏం చేసినా కాపాడతారన్న ధీమాతో చెలరేగిపోతున్నారా అని ప్రజలకు అనుమానాలు తావిస్తున్నాయి. వీరి ఆగడాలకు సామాన్యులు భయకంపితులవుతున్నారు. దీనికి సాక్ష్యంగా గురువారం అర్ధరాత్రి భద్రాచలం పట్టణంలో చోటు చేసుకున్న ఘటనతో ఒక్కసారిగా ప్రజలు ఉలిక్కిపడ్డారు. అర్ధరాత్రి రామాలయానికి వెళ్ళే దారిలో ఉన్న తిరుమల రెసిడెన్సి వద్ద దాదాపు 12 గంటల సమయంలో శాంతినగర్ కాలనీకు చెందిన మణికంఠ అనే యువకుడిపై ముగ్గురు వ్యక్తులు వచ్చి విచక్షణా రహితంగా దాడికి తెగపడ్డారు. గమనించిన చుట్టుపక్కన వాళ్ళు ఆపడానికి ప్రయత్నించిన ఆగకుండా మరి దాడి చేశారు. దాడిలో మణికంఠ తీవ్రంగా గాయపడడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. దాడి చేసిన వారు సారపాకకు చెందిన వారుగా, ఆర్థిక లావాదేవీల కారణంగా ఏర్పడిన వివాదమని సమాచారం. దాడి చేసిన ఘటనను కొందరు సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. వెంటనే ఈ సమాచారం దావణంలా వ్యాపించగా ఒక్కసారిగా పట్ట ణ ప్రజానీకం భయభ్రాంతులకు గురయ్యారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు.



**-పోలీసుశాఖను సైతం లెక్కచేయని మొండితనం**

రాను రాను రౌడీమూకలు పోలీసు శాఖను సైతం లెక్కచేయకుండా తయారవుతున్నారని పలువురు బాహటంగానే పేర్కొంటున్నారు. ఇటీవల గణపతి నవరాత్రుల సందర్భంగా ఒక కాలనీలో వినాయకుడి నిమజ్జన ఊరేగింపు జరుగుతుండగా యువకులు మద్యం మత్తులో డీజేలను పెట్టి వాయుకాలుష్యం చేస్తున్న తరుణంలో రౌండ్స్‌పై వచ్చిన ఎస్సై డీజేలను ఆపమని చెప్పడంతో ఎస్సైతో వాగ్వివాదానికి తెగపడ్డారని, దీంతో ఆగ్రహించిన ఎస్సై పట్టణ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించి మరుసటి రోజు మహిళా సంఘాల పూచికతుతో పంపించినట్లు సమాచారం. అదేవిధంగా తాజాగా జరిగిన ఘటన కూడా పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే చోటుచేసుకుంది. దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

**-రౌడీమూకల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి**

కాలనీలలో నుంచి పుట్టుకొస్తున్న రౌడీమూకాలపై పోలీసు శాఖ డేగ కన్ను వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎలాంటి రాజకీయ, తదితర ప్రలోభాలకు లొంగకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని పలువురు కోరుతున్నారు. కాలనీలలో కొంతమంది యువకులను పోలీసు శాఖ ఇన్‌ఫార్మర్‌లుగా ఏర్పాటు చేసుకుని ప్రతి ఒక్క సమాచారాన్ని అందుకుని రంగంలోకి ఆదిలోనే తుంచి వేయాలని కోరుతున్నారు. లేదంటే దాడికి పాల్పడిన వ్యక్తి హీరోగా సమాజంలో తిరుగుతూ ఉంటే అతనిని చూసి మరికొందరు యువకులు ఆకర్షితులయ్యే అవకాశం లేకపోలేదు. కావున దాడులకు, గూండాగిరి చేసే వారిపై పోలీసులు దృష్టి సారించి వెన్నులో వణుకుపుట్టించేలా కఠిన చర్యలు తీసుకుని వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని సామాన్యులు కోరుతున్నారు.

# పాల్వంచలో అక్రమ దందాలకు అండగా... ఆ అధికారి

**- ప్రతీ పనికో రేటు... ఆయన రూటే సెపరేటు...**
**- కాసులిస్తే కొమ్ముకాస్తు అధికారి**
**- కాసుల కోసం కీచకుడికి కొమ్ముకాస్తున్న అధికారి.?**
**- ఫోక్సో కేసు నమోదైనా... నో రిమాండ్...?**
**- ఇసుక మాఫియా వెనుక అధికారి ఎవరు..?**

పాల్వంచ, అక్టోబర్ 4 - ప్రభాతవార్త:
సర్కార్ కొలువులే వెరీ పవర్‌ఫుల్ స్థాయిలో ఉండే ఆ అదికారి ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతోంది. పాల్వంచలో అక్రమ దందాలకు అండగా నిలిచి దొరికిన కాడికి దోచుకుంటున్నారు. తన రూటే సెపరేటు అన్నట్లుగా వ్యవహరిస్తూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అందిన కాడికి దోచుకుంటున్నాడు. కాసులిస్తే కొమ్ముకాస్తూ అక్రమార్కులకు దెన్నుదన్నుగా నిలుస్తున్నారు. కాసుల కోసం కీచకుడికి సైతం కొమ్ముకాసిన దాఖలాలు కూడా లేకపోలేదు... ఎంతో పవిత్రమైన వృత్తి ఆ అదికారిది. ఎవరికి అన్యాయం జరిగినా న్యాయం చేసే హోదాలో ఉన్న మనిషి అతను. కానీ అన్యాయం చేసినా వారంతా తన దగ్గరకు వచ్చి డబ్బులు ముట్టజెప్తే చాలు వెంటనే వారి వైపు తిరిగి బాధితులకు న్యాయం జరగకుండా, అన్యాయస్తులే మంచిమనుషులు అన్నట్లు నిరూపిస్తున్నారు. అసలు తప్పు చేసిన వాడు ఎంత కీచకుడైనా కానీ అతని తప్పేమీ లేదన్నట్లుగా బుకాయించి మరి ఆ కేసు ముందుకెళ్లకుండా, అసలు ఎఫ్ఐఆర్ కాకుండా కాలం వెళ్లదీస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

**- కాసుల కోసం కీచకుడికి కొమ్ముకాస్తున్న అధికారి**

ఇటీవల గౌరవ ప్రధమైన ప్రభుత్వ ఉద్యోగిపై ఫోక్సో కేసు నమోద్కెంది. కాసుల కోసం ఆశపడిన మనోడు కీచకుడికి కొమ్ము కాసినట్లు ఆరోపణలు కూడా వచ్చాయి. అయితే ఈ కేసులో బాధితుల తరపున అధికారి వద్దకు వెళ్లి సుమారు రూ.8 లక్షలు డీల్ కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. సదరు ప్రభుత్వ ఉద్యోగిపై పోక్సో కేసు నమోదైనా కానీ ఇప్పటి వరకు రిమాండ్‌కు తరలించలేదు. ఇలా ఒకటి కాదు రెండు కాదు అందిన కాడికి దోచుకుంటున్నాడు. ప్రతీ పనికో రేటు... ఆయన రూటే సెపరేటు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పాల్వంచలో అసలు ఆ అధికారి అంటే చాలు అక్రమార్కులందరికీ తెలుసు కాసులిస్తే ఎంతటి పనికైనా ఒకే అనేస్తాడని. ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోకనో ఏమో కానీ దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అన్న చందంగా పదవిలో ఉన్నప్పుడే అన్న చందంగా మనోడు మాత్రం పాల్వంచలో ఉన్నన్ని రోజులు తన ఖాతాను నింపుకోవాలనుకుంటున్నట్టున్నాడు. అందుకే దేన్నీ వదలడం లేదు. ఇసుక మాఫియాతో పాటు ల్యాండ్ మాఫీకు కూడా వెన్నుదన్నుగా నిలుస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- ఇసుక మాఫియా వెనుక అధికారి ఎవరు...?**

అయితే పాల్వంచలో జరిగే ఇసుక మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందంటే దానికి కారణం సదరు అధికారి అని చెప్పక తప్పదు. కేవలం ఇసుక మాఫియాలోనే కాకుండా అక్రమ రేషన్ బియ్యం తరలింపులో కూడా మనోడి హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జరిగిన అసోసియేషన్ సభ్యుల సమావేశంలో సదరు అధికారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని తీర్మానించుకొని ఎస్పీని కలిసి తమకు ఆ అదికారి నుంచి రక్షణ కల్పించాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే తనకు అనుకూలంగా ఉన్న వాళ్లకు సంబంధించిన లారీలు పట్టుకున్న కూడా సంబందిత అధికారులకు ఫోన్ చేసినా కూడా రెస్పాండ్ కాకపోవడం చాలా బాధాకరమైన విషయం అని చెప్పక తప్పడం లేదు. లారీ అసోసియేసన్ వారు ఉన్నంత అదికారిని కలిసి మా ఊర్లో జీరో దందా నడుస్తుంది. అతని వల్ల మాకు మేము బిల్లులు మీద తీసుకొచ్చి అతను మాత్రమే రోజుకొక 20 లారీలు అక్రమంగా తోలుతున్నాడని ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. ఒక ఏరియాలో రోజుకొక 20 లారీలు ఒక వ్యక్తి అక్రమంగా నడిపిస్తున్నాడంటే అతని ఎనకాల అదికారి ఎంత తీసుకుంటున్నాడో అర్ధమవుతోంది. దీంతో సదరు అధికారి వివాదాస్పదంగా మారుతున్నాడు.

**- బాధితుల ఆవేదన...**

పాల్వంచలో జీరో దందా ఇసుక, మట్టి తోలవద్దని ఇటీవల రెండు సార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకున్నాం. అయితే ఓ వ్యక్తి మాత్రం ఇక్కడే వచ్చి మాముందే బెదిరించి ఇసుక మీరు తోలుకోండి మట్టి తోలుకుంటామని చెప్పి మరీ అదే రోజు రాత్రి కలెక్టర్ ఆఫీస్ పక్కన సందులో జీరోదందా కింద ఇసుక తోలడం షాక్‌కు గురి చేసింది. శ్రీనివాసకాలనీ, గుడిపాడు తదితర ఏడెనిమిది చోట్ల డంపింగ్ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడు. సభ్యులను కూడా ఎన్నుకోలేదు. పాల్వంచలో అసలు జీరో దందా చేయవద్దని నిర్ణయించుకుంటే సదరు అధికారి అండదండలతో జీరో దందా ఫుల్‌గా కొనసాగిస్తున్నారు. దీనివల్ల మేం ఈఎంఐలు కట్టుకోలేకపోతున్నాం. చట్టబద్దంగా మేం పనిచేసినా మాకు చాలా ఇబ్బంది అవుతోంది. మొత్తం 30 మంది వరకు ఉన్నాం. మాకు అన్యాయం జరుగుతోంది. పాల్వంచలో జీరో దందా చేయకుండా చూడండి సార్ అంటూ పోలీస్ ఉన్నతాధికారిని కలిశాం. దీనివల్ల తమకు ఉపాధి కోల్పోతున్నామని వేడుకున్నాం. పాల్వంచలో మా అందరినీ ఇబ్బందులకు గురిచేసే వ్యక్తిపై కూడా ఫిర్యాదు చేశాం.



# గాయత్రి అలంకరణతో అమ్మవారి దర్శనం

**ఘనంగా కుంకుమ పూజలు**

ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:
నగరంలో శ్రీసాయిగణేష్ నగర్ కాలనీలో స్టీరింగ్ కమిటీ పెద్దల ఆశీస్సులతో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కొనకల్ల సురేష్, కార్యదర్శి మెరుగు భాస్కర్, కోశాధికారి బోయిన శ్రీ వరుణ్, హలవత్ పిక్లా, అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తృతీయ వార్షికోత్సవాలు-2024, బతుకమ్మ సంబరాలు రోడ్ నెంబర్ 13లో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులను అమ్మవారి మండపమును కనీవిని ఎరుగని రీతిలో కలకత్తా కాళీమాత మండపమును మరపించేలా అద్భుతంగా తెలంగాణలోనే అత్యంత వైభవంగా నిర్మించారు. రెండవ రోజు అమ్మవారి శ్రీ గాయత్రి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అభివృద్ధి కమిటీ వారు కాలనీ మహిళలకు కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కుంకుమ పూజకు వందలాది మంది మహిళలు పాల్గొని పూజ చేసి అమ్మవారి ఆశీర్వాదం పొంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమా హాజరై అమ్మవారి మండపంలో కుంకుమపూజ చేశారు.ఇటువంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా రమణయాదవ్ ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో వాసుగౌడ్, శివరావు, డా.అమర్‌సింగ్, ఖీమా నాయక్, వినోద్‌కుమార్, లచ్చునాయక్, డా.రాజు, వెంకన్న, సూర్యనారాయణగౌడ్, మురళీగౌడ్, సరిత, గుడ్డేటి రమేష్, రుద్ర బిక్షం, కాషాయ్య యాదవ్, అభివృద్ధికమిటీ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు ఇసి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి పూల, పండ్ల మొక్కలు పంపిణీ

ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:



నగరంలో ఖమ్మం కార్పొరేషన్ కమీషన్ ఆదేశాల మేరకు ప్రతి డివిజన్‌లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సారధినగర్ ప్రభుత్వ పాఠశాల దగ్గర నుండి ఇంటింటికి పలు పండ్లు, పూల మొక్కలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు అనేక మంది మహిళమణులకు పలు మొక్కలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మొక్కను మన కుటుంబ సభ్యులవలే సంరక్షించాలని సూచించారు. ఈ మొక్కలు భావితరాలకు ప్రాణవాయుగా ఉపయోగపడతాయని పచ్చదనం పరిశుభ్రతకు నాంది పలుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా, అజీజ్, షమ్మి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 6లోపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

**అర్హులైన ప్రతి ఉపాధ్యాయుడు మరోసారి కొత్తగా తమ పేరును ఓటర్‌గా నమోదు చేసుకోవాలి**

**వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్ జాబితాపై ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** నవంబర్ 6లోపు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కోసం అక్టోబర్ 16, 25తేదీల్లో వార్తా పత్రికల్లో మొదటి, రెండవ పబ్లికేషన్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని అర్హులైన ఉపాధ్యాయులు నవంబర్ 6లోపు ఫారం 19 ద్వారా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కొరకు దరఖాస్తులు సమర్పించాలన్నారు. నవంబర్ 23న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామని, డిసెంబర్ 9వరకు అభ్యంతరాలను స్వీకరించి, డిసెంబర్ 25లోపు అభ్యంతరాలను పరిష్కరిస్తామని, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారు చేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఫారం19 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్ 6లోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. 2024 నవంబర్ 1కి ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యాబోధనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకునే ఉపాధ్యాయులు గత ఆరు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు విద్య బోధన చేసినట్లు సంబంధిత విద్యా సంస్థ నుంచి ధృవీకరణ సర్టిఫికేట్ జత చేయాలన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహశీల్దార్ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్‌గా లేదా సీఈవో తెలంగాణ.ఎన్ఐసి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## ప్రతి కుటుంబం వివరాలను పక్కాగా సేకరించాలి

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్**

**కూసుమంచి, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపికైన గ్రామాల్లో ప్రతి కుటుంబం వివరాలను సజావుగా సేకరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ధర్మతండాలో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. సర్వేద్వారా కుటుంబాల నుంచి సేకరిస్తున్న వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్దేశించిన సమాచారాన్నిపూర్తి స్థాయిలో కుటుంబం దగ్గర నుంచి సేకరించాలని,గ్రామంలో ఏ కుటుంబాన్ని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరు వివరాలను పకడ్బందీగా సేకరించి నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కరుణశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో 3వరోజు ఘనంగా బతుకమ్మ వేడుకలు





**ఖమ్మం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** కలెక్టరేట్‌లో శుక్రవారం సాయంత్రం ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని వివిధ శాఖలలోని అధికారులు, సిబ్బంది బతుకమ్మను పేర్చి పాలు, చక్కెర, పెసలు,నత్తుపిండి, బెల్లంతో నైవేద్యం సమర్పించి పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు వేడుకల్లో పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి వేడుకల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.సుబ్బారావు, ఉపజిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. సైదులు, వైద్యాధికారులు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**రఘునాథపాలెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**



రఘునాథపాలెం మండలంలోని, చిమ్మపూడి గ్రామంలో బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. మూడవ రోజు ముచ్చటగా ముద్దపప్పు బతుకమ్మను నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు వేసిన ఆటపాటలు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# త్రివేణిలో బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఖమ్మంనగరంలోని త్రివేణి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ సాక్షాత్ దుర్గా మాతకు ప్రతిరూపంగా పెద్దమ్మ తల్లిగా భావించి తెలంగాణ ప్రజలు తొమ్మిది రోజులపాటు ఎంతో ఘనంగా ఆరాధించే బతుకమ్మ యొక్క ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పల్లెపల్లెనా ఎంతో ఘనంగా జరుగుతాయని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు యొక్క గొప్పతనము ఇవన్నీ విద్యార్థులకు విద్యార్థులకు తెలియజేయడం కోసమే పాఠశాలలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాటగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా

**రఘునాథపాలెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:**



రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో గత ఏడు సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తూ తన వంతు సహాయంగా నిరుపేదలకు ఎటువంటి సహాయానికైనా ముందుండే ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, మాజీ చిమ్మపూడి గ్రామ ఉపసర్పంచ్, గుత్తా వెంకటేశ్వర్లు స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా గొర్రె బాబు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన వంతు సహాయంగా 50కేజిల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ వార్డు మెంబర్లు కాలింగ్ వీరబాబు, గుండ్ల ముత్తయ్య, రాచర్ల రాములు, గ్రామ ప్రజలు వాసు, రామకృష్ణ, నరసింహారావు, వీరబాబు, గొర్రె బాబు, కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. గ్రామ ప్రజలు కూడావెంకటేశ్వర్లు చేసిన సేవలను అభినందించడం జరిగింది.




# దసరా శరన్నవరాత్రుల శోభ

## - మణుగూరులో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 : మణుగూరు మండలంలో దసరా శరన్నవరాత్రుల కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం నవరాత్రుల్లో భాగంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దీంతో మణుగూరు శరన్నవరాత్రులశోభ సంతరించుకుంది. ఈ నవరాత్రుల్లో అమ్మవారు వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. మణుగూరు పట్టణంలోని



శ్రీకాళీమాత ఆలయం, శ్రీకనకదుర్గాదేవి ఆలయం, మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీకనకదుర్గా, ఓంశక్తి అమ్మవార్ల, శ్రీచంద్రమౌళీశ్వర ఆలయం, సమితిసింగారం శ్రీకోదండరామాలయంలోని శ్రీదుర్గా మాత, గుట్టమల్లారంలో శ్రీపంచముఖ వేదగాయత్రిదేవీ ఆలయాల్లో శరన్నవరాత్రులను ఆలయకమిటీల నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆయా ఆలయాల్లో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు అమ్మవార్లకు అభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, సహస్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మండల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ నెల 12న సాయంత్రం శమీవృక్ష పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీల నిర్వాహకులు తెలిపారు.

# ప్రధాన కూడళ్లలో రాజకీయ నాయకుల విగ్రహాలు పెట్టొద్దు

## - దళితసంఘాల నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



మణుగూరు ఆర్అండ్‌బీ రోడ్డు ప్రధాన కూడళ్లలో రాజకీయనాయకుల విగ్రహాలు పెట్టవద్దని విగ్రహాలు ఏర్పాటుచేయాలనే ఆలోచనను విరమించుకోవాలని దళితసంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన దళితసంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మణుగూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో కొందరు రాజకీయపార్టీల ప్రముఖులు వారి నాయకుల విగ్రహాలు పెట్టేందుకు ఏర్పాట్లుచేస్తున్నారని, ఇప్పటికే ఈ విషయం దళితసంఘాల దృష్టికి వచ్చిందన్నారు. ఒక పార్టీ విగ్రహంతో మొదలైతే అనేక పార్టీల వారు విగ్రహాలు ఏర్పాటుచేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికే ప్రధాన కూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రప్రభుత్వం అధికారహోదాలో ఏర్పాటుచేయడం జరిగిందని, అక్కడ ఆయనకు ధీటుగా మరో విగ్రహాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రయత్నిస్తే దళితసంఘాల ఆధ్వర్యంలో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. రాజకీయపార్టీల నాయకులు వారి పార్టీల నాయకుల విగ్రహాలు పెట్టే ఆలోచన మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మాదిగజేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఈసంపల్లి కృష్ణ, దళితసంఘం సీనియర్ నాయకులు గద్దల రామకృష్ణ, ప్రచార కార్యదర్శి వల్లెపోగు వెంకటేశ్వర్లు, మాలమహానాడు జిల్లా నాయకులు కాల్వ సంసోన్, మేకల భాస్కర్, బోయిళ్ల నర్సింహారావు, చుంచు రామ్మూర్తి, గద్దల చైతన్య, బంజార నాయకులు భూక్యా చందూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వరదలతో నష్టపోయిన ఫోటోగ్రాఫర్స్‌కు ఆర్థికసహాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 : మణుగూరు మండలంలో వరదలతో నష్టపోయిన ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు శుక్రవారం భూపాలపల్లి జిల్లా ఫోటోఅండ్‌వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం అందజేశారు. వరదలతో నష్టపోయిన నాలుగు కుటుంబాలకు ప్రతి కుటుంబానికి రూ.5వేల చొప్పున మొత్తం రూ.20వేలు ఆర్థికసహాయంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మహ్మద్‌రఫీ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్‌రెడ్డి, స్థానిక అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమోహన్, సెక్రెటరీ పునులూరి శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా అన్నిమండలాల అధ్యక్షులు, మణుగూరు మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## - పగిడేరులో బీఆర్ఎస్‌పార్టీ నుంచి 60కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలకు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అభిమానంతో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం పగిడేరు ఎస్సీకాలనీలో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిఒక్క పథకం అర్హులకు అందేలా కృషిచేస్తానన్నారు. తొలుత బీఆర్ఎస్‌పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరిన 60కుటుంబాల వారిని ఎమ్మెల్యే పాయం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మాజీ సర్పంచ్ తాటి భిక్షం, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

## - మణుగూరు ఏరియా జీఎంకు అఖిలపక్ష కార్మికసంఘాల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేటు సెక్యూరిటీగార్డుల నియామకాల్లో అవినీతికి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, ఉపాధి కోల్పోయిన వార్డుబాయ్‌లకు, ఉపాధి కోసం ఎదురుచూస్తున్న పీడీఎఫ్‌లకు న్యాయం చేయాలని కోరుతూ ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షకార్మికసంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, ఎస్.గట్టయ్యయాదవ్, ఆదెర్ల సురేందర్, కె.శ్రీలత, వి.వెంకటరత్నం, ఎస్పీ నాసర్‌పాషా, కిషన్‌నాయక్, కుమారస్వామి, మంగీలాల్, అవినాష్ పాల్గొన్నారు.



# డిజిటల్‌కార్డ్ సర్వేను పరిశీలించిన ఎస్డీసీ ఎంవీ.రవీంద్రనాథ్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



మణుగూరు మున్సిపాలిటీలోని భగత్‌సింగ్‌నగర్‌లో శుక్రవారం ఫ్యామిలీ డిజిటల్‌కార్డ్ సర్వేను ఎస్డీసీ ట్రైబల్‌వెల్ఫేర్ ఎంవీ.రవీంద్రనాథ్ పరిశీలించారు. అన్నివివరాలను పూర్తిగా సేకరించాలని, సక్రమంగా సర్వే నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన ఉధృతం చేస్తాం

## - విద్యుత్ జేఏసీ హెచ్చరిక

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :



రామ గుండంలో నిర్మించ తలపెట్టిన 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సింగరేణి, జెన్కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించాలని చూస్తే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో బీటీపీఎస్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామగుండంలో నిర్మించబోయే 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటును జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించాలన్నారు. విద్యుత్ కేంద్రాన్ని జెన్కో, సింగరేణి సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం, ఇంధనశాఖ నిర్ణయం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ నిర్ణయాన్ని వెనకకు తీసుకునే వరకు జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. జెన్కోలో విద్యుత్ కేంద్రాల నిర్మాణాలు చేసే ప్రతిభావంతమైన ఇంజనీర్లు ఉన్నారని వారు గుర్తుచేశారు. ఇతర సంస్థలకు భాగస్వామ్యం కల్పించడం సరైన చర్య కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బి.రవిప్రసాద్, సీహెచ్.రాజబాబు, రవితేజ, వి.ప్రసాద్, కె.ప్రేమ్‌కుమార్, వెంకట్‌రాం, వీరస్వామి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతుల కోసం ఆపరేటర్లకు ఇంటర్వ్యూలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు శుక్రవారం కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఈపీ ఆపరేటర్లకు సీగ్రేడు పదోన్నతి కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో పనిచేస్తున్న 2 సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసి పదోన్నతి కోసం దరఖాస్తు చేసుకున్న డీగ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు మౌఖిక, ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహించి, ఇంటర్వ్యూల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి పదోన్నతులు కల్పిస్తూ ఖాళీల అవకాశాన్ని బట్టి సీగ్రేడు ఈపీఆపరేటర్లుగా నియమించడం జరిగిందని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, ఎస్.ప్రవీణ్‌కుమార్, కృష్ణ, సీహెచ్.వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 4 - (ప్రభాతవార్త):



విధి నిర్వహణలో విద్యుత్ ప్రమాదానికి గురైన మున్సిపల్ కార్మికుడు దుర్గాప్రసాద్‌కు, అవగాహన లోపంతో దోమల మందు తాగి మృతి చెందిన బత్తుల ఓదెమ్మ కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మున్సిపల్ శాఖ నుంచి ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఇరు కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున రూ.6 లక్షల చెక్కును అందించారు. మున్సిపల్, పంచాయతీ శాఖలో పనిచేస్తున్న కార్మికులకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని, కార్మికులకు కావాల్సిన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ శేషాంజన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొదటి అదనపు జిల్లా కోర్టుకు ఏపీపీగా లక్ష్మీ

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 4 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న పోలిశెట్టి విజయదుర్గా లక్ష్మీకి గ్రేడ్ వన్ ఏపీపీగా పదోన్నతి లభించింది. మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టు కొత్తగూడెంకు బదిలీ అయ్యారు. ఖమ్మం ఏపీపీగా పనిచేస్తున్న కారం రాజారావుకు పదోన్నతి లభించి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గ్రేడ్2గా ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కొత్తగూడెం కోర్టులో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా వారు జిల్లా జడ్జి పాటిల్ వసంత్‌ను కలిశారు. వారిని జడ్జి ప్రత్యేకంగా అభినందించారు.

## నిబంధనలు ఉల్లంఘించిన నలుగురు వాహన దారుల లైసెన్సులు రద్దు

- నంబర్ ప్లేట్లు లేని వాహనాలు నడిపితే ఇక సీజ్
- పరిమితిని మించి ప్రయాణీకులతో వాహనాలు నడపకండి




కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 4 - (ప్రభాతవార్త):

అతివేగం ఇతరుల ప్రాణానికి హాని కలిగిస్తుందని, కొందరు వాహనదారులు నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నడుపుతూ ఇతర ప్రయాణదారులకు ప్రాణ సంకటాన్ని కల్పిస్తున్నారని, ఇక నుంచి కొత్తగూడెంలో ట్రాఫిక్ నిబంధన ఉల్లంగించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశామని ట్రాఫిక్ ఎస్సై నరేష్ హెచ్చరించారు. అతిగా మద్యం సేవించి విచ్చలవిడిగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పవని శుక్రవారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వాహనదారులకు సూచనలు చేశారు. కొత్తగూడెంలోని పలు ప్రాంతాల్లో రద్దీ ఉన్న ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు నంబర్ ప్లేట్లు లుపని వాహనాలను, మద్యం సేవించిన వాహనాలు నడిపే వారిని పట్టుకొని పూర్తిస్థాయిలో వాహన పత్రాలు పరిశీలించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన నలుగురు వాహనదారుల లైసెన్సులు రద్దు చేసినట్లు చెప్పారు. ఒబర్ ప్లేట్లు లేని వాహనాలపై ప్రయాణించే వారికి అనేక నష్టాలు వాటిల్లుతున్నాయని, ఈ విషయంలో ప్రయాణీకులు తప్పకుండా పోలీసు సూచనలు పాటించాలని చెప్పారు. పాఠశాలలు విడిచే సమయంలో చిన్నారులు రోడ్డు దాటుతూ ఉంటారని, ఆ సమయంలో యువత విచ్చలవిడిగా అతివేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా అమలు చేసి లైసెన్సులు రద్దు చేసేందుకు వెనకాడబోమని హెచ్చరించారు.

## టిప్పర్ కార్మికుల వేతనాలను పెంచాలని సమ్మెనోటీసు



ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):

కేవోసీ నుంచి ఇతర ప్రాంతాలకు బొగ్గును రవాణా చేస్తున్న టిప్పర్ కార్మికుల వేతనాలను పెంచాలని రెండు ఇఫ్టూ అనుబంధ మోటార్ వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో టిప్పర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులైన ఆదిత్య నరసరావు, వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలను పెంచాలని అన్నారు. వేతనాలను పెంచాలని పలుమార్లు నిరసనలు, వినతి పత్రాలు అందజేసినా అసోసియేషన్ నాయకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు. కార్మికులకు వెంటనే వేతనాలను పెంచాలని లేని పక్షంలో సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో మోటార్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాసుద్దీన్, జిల్లా అధ్యక్షుడు డి.మోహన్‌రావు, బనోత్ లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థిని సన్మానించి నవచైతన్య యువజన సంఘం



గుండాల, (ప్రభాతవార్త):

గుండాల మండలం పాలగూడెం గ్రామానికి చెందిన విద్యార్థిని వజ్జ వీరకుమారి ఎంబీబీఎస్‌లో సీటు సంపాదించిన నేపథ్యంలో నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. శుక్రవారం విద్యార్థినిని శాలువాతో సన్మానించి మాట్లాడుతూ మారు మూల గుండాల మండలంనకు సంబందించిన విద్యార్థిని వైద్య విద్య ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థిని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని మారు మూల ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థిని చదువుకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చూసుకోవాలని డిమాండ్ చేశారు. మారు మూల ప్రాంతాలలో స్కిల్ డెవలప్ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులను మంచి నైపుణ్యతలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రతినిధులు గ్రామస్తులు, ఇల్లెందులో నరసింహులు, అజ్జు, సంతోష్, సతీష్, సునీల్, వినయ్, ప్రశాంత్, మహేశ్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా పాకెట్లు పట్టివేత

టేకులపల్లి,(ప్రభాతవార్త, అక్టోబర్ 04:



టేకులపల్లి మండల కేంద్రంలోని ఓ కిరాణా షాప్‌లో నిషేధిత గుట్కా ప్యాకెట్లను శుక్రవారం టేకులపల్లి పోలిసులు పట్టుకున్నారు. టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం...టేకులపల్లి మండల కేంద్రంలోని ఎట్టి బాలరాజు కిరాణా షాప్‌లో శుక్రవారం తనిఖీ చేయగా 18598 రూ..విలువగల గుట్కా ప్యాకెట్లు లభించడంతో సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిషేధించిన పోగాకు ఉత్పత్తులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## చిన్నారి పుట్టినరోజు వేడుకలు

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):



ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తన మంచితనాన్ని మరోసారి చాటుకున్నారు. ఇల్లెందు మండలం పూబెల్లి గ్రామానికి చెందిన కొందరూ ఎమ్మెల్యేను కలిసేందుకు శుక్రవారం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. తల్లిదండ్రులతో ఉన్న చిన్నారి ఇలియాన పుట్టినరోజు అన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే తన సిబ్బందితో కేక్‌ను తెప్పించారు. అందరి ముందు చిన్నారి ఇలియాన జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్‌చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. చిన్నారితో కాసేపు సరదాగ మాట్లాడి బాగాచదువుకోవాలని చెప్పారు. తమతో వచ్చిన పాప పుట్టినరోజు అని తెలుసుకోవడంతో పాటు వెంటనే కేక్ తెప్పించి పుట్టినరోజు వేడుకలను నిర్వహించడంతో వచ్చిన గ్రామస్తులు, పాప తల్లిదండ్రులు ఎంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, ఆముదాల ప్రసాద్, చిల్ల శ్రీనివాసరావు, రామచంద్ర ఉన్నారు.

## ఇంటి నెంబర్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి



ఇల్లెందు, (ప్రభాతవార్త):

సుభాష్‌నగర్ పంచాయతీ కొమురంభీం నగర్‌కు చెందిన మాకు ఇంటి నంబర్లను మంజూరు చేయించాలని స్థానికులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలసిన స్థానికులు తాము 20 సంవత్సరాలుగా గృహనిర్మాణాలను చేపట్టుకుని జీవిస్తున్నామని ఐనప్పటికీ తమకు ఇంటినంబర్లను మంజూరు చేయడం లేదని ఇంటి నంబర్లను మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గుమ్మడి సమ్మయ్య, ఏల్పుల పెద్దులయ్య, జోగ నర్సయ్య, తోలెం ఈశ్వర్, గొగ్గెల లక్ష్మయ్య, లింగాల సాంబయ్య, బోర్ రమేష్ ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు..

టేకులపల్లి,(ప్రభాతవార్త, అక్టోబర్ 04:



టేకులపల్లి మండలంలోని గోల్యాతండా పంచాయతీలోని రామాలయంలో ముందో రోజైన శుక్రవారం ముద్దపప్పు బతుకమ్మ వేడకలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఐసీడీఎస్ సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబరాల్లో ప్రత్యేక పూజలు, నృత్యలు చేస్తూ అలరించారు. ఐసీడీఎస్ సీడీపీవో మంగతార, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

# ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వే ప్రారంభించిన ఎమ్మెల్యే జారె,కలెక్టర్ జితేష్





*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,4,ప్రభాతవార్త*

;తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎన్నిక కాబడిన మండల పరిధీలోని అల్లిపల్లి గ్రామంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,కలెక్టర్,అశ్వారావుపేట నియోజకవర్గ ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వే స్పెషల్ ఆఫిసర్ సుమ,దమ్మపేట తాహశీల్దార్ నరేష్ అల్లిపల్లిలోని ప్రతి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యుల సర్వే నిర్వహించారు.అక్కడకు విచ్చేసిన ప్రజలకు ఫ్యామిలి కార్డు ఎలా నమోదు చేసుకోవాలో ఎమ్మెల్యే జారే,కలెక్టర్ జితేష్ వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజక్ట్గా అమలు చేస్తున్న డిజిటల్ కార్డు రూపకప్పన సర్వే చేయడానికి విచ్చేసిన బృందానికి కుటుంబ సభ్యుల వివరాలు తప్పులు లేకుండా ఉన్నది ఉన్నట్లు ప్రతియొక్క కుటుంబపభ్యులు వివరాలు తెలియచేయలన్నారు.కుటుంబ సభ్యులు ఆదార్కార్డు లేకుండా ఉన్న పిల్లల వివరాలు కూడా అందించాలన్నారు.కుటుంబసభ్యుల గుర్తింపు కోసమే ఈ సర్వే జరుగుతందని,కుటుంబంలో ఎంత మంది ఉన్నారు వారి మధ్య సంబంధ బాంధవ్యాలు నమోదు చేయలన్నారు.కుటుంబ పెద్దగా మహిళలు ఉంటారని అలాగే కుటుంబంలో మిగతా వారికి కూడ గుర్తింపు సంఖ్య ఉంటుందని,పెళ్ళిజరిగి కొత్తగా కుటుంబంలోకి వచ్చిన వారు,జన్మించిన పిల్లలవివరాలు పొందుపరచలన్నారు.పెళ్ళి జరిగి వెళ్ళిన వారి వివరాలు చనిపోయిన వారి వివరాలు అక్కర్లేదని తెలిపారు.సర్వే నిర్వహిస్తున్న బృందాలకు తప్పకుండా కుటుంబసభ్యుల యొక్క పేర్లు,స్త్రి,పురుషుల వివరాలు వయస్సు,కుటుంబ యజమానితో గల సంబంధం,ఆధార్ నెంబర్లు,ఫోన్ నెంబర్లు ఖచ్చితమైన అడ్రస్ కుటుంబసభ్యుల గ్రూప్ ఫోటో తప్పనిసరిగా తీసుకొవాలని చూచించారు.ఈ కర్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యప్రసాద్, మాజీ ఎంపిపి సోయం ప్రసాద్,కె.వి.నత్యనారాయణ,రావు గంగాధరావు,కొయ్యల అచ్యుతరావు,చినశెట్టి యుగంధర్,పగడాల రాంబాబు,యర్ర వసంతం,పర్వతనేని ప్రసాద్,సాయిల నర్సీ,యెసుమణి,శ్రీరాముల ప్రసాద్,గోపి శాస్త్రి,దొడ్డ బాస్కర్,ముళ్ళపూడి వెకటేశ్వరావు ఆధికారులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం : సిపిఎం



*నెల్లికుదురు, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో గ్రామ పార్టీశాఖ విస్తృత సమావేశాన్ని పార్టీ సీనియర్ నాయకులు బత్తిని సత్యనారాయణ అద్యక్షతన నిర్వహించగా, సమావేశంలో మొదటగా సిపిఎం పార్టీ అగ్రనేత సీతరాం ఏచూరి,బుద్దాదేవ్ బాట్టాచార్యతోపాటు అమరులకు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ....సిపిఎం పార్టీని గ్రామస్దాయి నుండి దేశస్దాయి వరకు పార్టీ సంస్దాగత నిర్మాణంలో భాగంగానే సమావేశాలను నిర్వహిస్తున్నామని,ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకుపొయ్యేందుకు సిపిఎం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్బాబు,పార్టీ జిల్లా నాయకులు గునిగంటి రాజన్న,సీనియర్ నాయకులు ఈసంపెల్లి సైదులు,మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం


*నర్సింహులపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*



రైతులను రాజుగా తయారు చేయడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విఫ్ డా.రావంచందర్ నాయక్,ఎంపి బలరాం నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దనాగారం స్టేజి సర్పంచ్ కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి గత పది రోజులుగా వైరల్ఫీవర్కు గురై తీవ్ర ఇబ్బందులు పడ్తుండటంతో ఆయనను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ....కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పక అమలు చేస్తుందన్నారు.ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు.త్వరలో రూ.2లక్షలు అపైనా కూడ రైతులకు మాఫీ చేయనున్నందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీవారు చేస్తున్న అబద్దపు మాటలను ప్రజలు నమ్మోద్దన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు రాజశేఖర్,నాయకులు రామకృష్ణ,సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 04 ప్రభాతవార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు శుక్రవారం భక్తులకు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా గుర్రాలచెరువు గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయం వద్ద, రామాలయం వద్ద, వేదాంతపురం అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయంలో, గుర్రాలచెరువు సమీప కనకదుర్గమ్మ ఆలయంలో, జంగారెడ్డిగూడెం రోడ్లోని కనకదుర్గమ్మ ఆలయం, శిరిడి సాయిబాబ దేవాలయాల్లో పలు రూపాల్లో అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అలరించారు.

# పామాయిల్ కర్మాగారాన్ని సందర్శించి ఆయిల్ఫెడ్ జనరల్ మేనేజర్



*దమ్మపేట, అక్టోబర్ 04 ప్రభాతరవార్త:*

మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని ఆయిల్ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కర్మాగారంలో మిషనరీ పనితీరును, క్రషింగ్ పనులు, ఫ్రూట్ నిల్వలు ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం కర్మాగార సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్మాగార మేనేజర్ శ్రీకాంత్రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నరేష్రెడ్డి మృతి తీరనిలోటు

*నర్సింహులపేట, అక్టోబర్ 4, ప్రభాతవార్త*

కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు నరేష్రెడ్డి మృతి డోర్నకల్ నియోకవర్గానికి తీరనిలోటని పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ మెరుగు సత్యనారాయణ గౌడ్ అన్నారు.ఆదివారం ముంగిమడుగు గ్రామంలో మాట్లాడుతూనియోజకవర్గంలో కాంగ్రేస్పార్టీకి పెద్దదిక్కుగా,సబ్బండ వర్గాల ప్రజల కష్టసుఖాల్లో తానున్నాంటూ ఆదుకునే మహానేత ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని కొనియాడారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

# రైతుల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం ఎమ్మెల్యే జారె



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,4,ప్రభాతవార్త*

;కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు.శుక్రవారం మండల పరిధీలోని అల్లిపల్లి గ్రామంలో పామాయిల్ రైతులతో కలిసి విలలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఇచ్చిన మాటప్రకారం ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని,అలాగే రైతులకు రెండు లక్షల రుణమాఫి చేశామని,రాష్ట్రంలో సిఎం రెవంత్ రెడ్డి,మంత్రి వర్గంతో అహర్నిశలు ప్రజల శ్రేయస్సు,సంక్షేమ పథకాల అమలు,అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతన్నారని పేర్కోన్నారు.అశ్వారావు పేట నియోజకవర్గంలో పామాయిల్ వందల ఎకరాల్లో రైతులు సాగు చేస్తు మద్దతు ధర లేక నష్టల ఊభిలో కురుకు పోతున్నారని పామాయిల్ రైతులకు నష్టపోకుడదన్న మంచి ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క,మంత్రులు పొంగులేటి,తుమ్మల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్తో చర్చలు జరిపి టన్నుకు 17 వేల రూపాయల మద్దతు ధర కల్పించారని,పామాయిల్ రైతుల తరపున ఎమ్మెల్యే జారె రాష్ట్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కర్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యప్రసాద్, మాజీ ఎంపిపి సోయం ప్రసాద్,కె.వి.సత్యనారాయణ,రావు గంగాధరావు,కొయ్యల అచ్యుతరావు,చినశెట్టి యుగంధర్,పగడాల రాంబాబు,యర్ర వసంతం, పర్వతనేని ప్రసాద్,సాయిలనర్సీ,యెసుమణి,శ్రీరాముల ప్రసాద్,గోపి శాస్త్రి,దొడ్డ బాస్కర్,ముళ్ళపూడి వెకటేశ్వరావు ఆధికారులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

# వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాలలో రికార్డుల నిర్వహణ, ల్యాబ్, రోగులకు అందజేస్తున్న మందులను, పాఠశాల ఆవరణలో జరుగుతున్న పనులను కలక్టర్ పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఇదిలా ఉండగా మండలంలో అక్రమ ఇసుక మట్టి దందా అరికట్టాలని, ఇసుక ర్యాంప్‌లు పునప్రారంబించాలని కోరుతూ మండలానికి చెందిన నార్లపాటి శ్రీను కలెక్టర్కు వినతి చేసుకోవడం జరిగింది.

## ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు సరఫరా నీటి ప్రాముఖ్యత వినియోగం పై శిక్షణ



**కామేపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:**
త్రాగునీటి ప్రాముఖ్యత వినియోగం పై సంపూర్ణ అవగాహన అలవర్చుకోవాలని మిషన్ భగీరథ డిఇఇలు మురళికృష్ణ, నర్సింహారావు, మండల స్పెషల్ ఆఫీసర్ ఎంపీ మధుసూదన్, ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి కోరారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించాలని అన్నారు. కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాయకులకు 4రోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమైయ్యాయి. ప్రతి గ్రామ పంచాయితీ సిబ్బంది నుండి ఒకరికి మంచినీటి నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నారు. తొలిరోజు నీటి నాణ్యతపై శిక్షణ ఇచ్చారు. నీటి ప్రాముఖ్యత, దాని వినియోగం, క్లోరినేషన్, చేతి పంపుల రిపేర్, బోర్ మోటార్‌లుతదితర అంశాలను వివరించారు. ఈ కాఏఈ లు బి సతీష్, బి.వసంత్, ట్రైనర్ రమ, వర్క్ఇన్స్‌పెక్టర్ బి.అంజంరాజు, మండల పరిధిలోని మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్4, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని రెడ్డిబజార్, పులిగోపాల్‌రెడ్డి నగర్ నందు నిర్వహించిన డ్రైడే ఫ్రైడేను, మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు చుట్టుప్రక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటినిల్వ ఉన్న డ్రైనేజిలో తిమోపాస్, బ్లీచింగ్ వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి నితిన్, ఏఎన్‌ఎం లలిత, ఆశలు ఉపేంద్ర, రమ, లక్ష్మి ప్రజలు పాల్గొన్నారు.

దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు

కురవి, అక్టోబర్4, ప్రభాతవార్త:
భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారికి రెండవ రోజు శుక్రవారం ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు అమ్మవారు బ్రహ్మాచారిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గాసుక్త, సుక్తాభిషే కాలు, లలితా సహస్రనామ, కుంకుమార్చన, అష్టోత్తరాలు, నీరాజనా మంత్ర పుష్పములు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, అభిలాష్, విజయ్, శివుడు, పాల్గొన్నారు.

## శ్రీగాయత్రిదేవిగా భక్తులకు దర్శన మిచ్చిన శ్రీదుర్గాదేవి

**గార్ల, అక్టోబర్4 ప్రభాతవార్త:**
శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా 2వ రోజైనా శుక్రవారం అశ్వీయుజ శుద్ద విదియ అమ్మవారు భక్తులకు శ్రీగాయత్రిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మండలంలో మర్రిగూడెం, తదితర గ్రామాలలో, మండలకేంద్రంలోని శివాలయం వీధిలోని ఏవిఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద, శ్రీరామలింగేశ్వర స్వామి శివాలయం ఆవరణం, సమతహైస్కూల్ ఆవరణంలో మొదటి రోజు గురువారం శ్రీదుర్గాదేవి అమ్మవారి విగ్రహాలకు అమ్మవారి మాలధారణ స్వాములు, వేదపండితులు చల్లా శ్రీరామశాస్త్రీ, కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ, తదితర వేదపండితులు ఆయా మండపాల వద్ద అమ్మవారి విగ్రహాలను పూలమాలలతో ఘనంగా అలంకరించి, కలశస్థాపన, గణపతిపూజ, పుణ్యాహావాచనం, అఖండజ్యోతి, మండపారాధన, దీక్షాకంకణాదారణ, అష్టోత్తర, సహస్రనామార్చనతో అమ్మవారు శ్రీబాల త్రిపుర సుందరీదేవిగా దర్శనంతో దేవి నవరాత్రులు ప్రారంభమైనాయి.

## నిరుపేద విద్యార్థికి మోక్షితనిధి ఫౌండేషన్ ఆసరా



**వైరా, అక్టోబర్04, ప్రభాతవార్త:**
నిరుపేద విద్యార్థినికి మోక్షిత నిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని శుక్రవారం మోక్షిత నిధి కోచింగ్ సెంటర్‌లో సంస్థ చైర్మన్ శ్రీరామోజి ఉప్పలచారి ఆధ్వరనయంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. వైరా పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న హోంఆర్డ్ తిరుమలదాసు రమేష్ కుమార్తె రజిత బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుండగా తన అవసరాల నిమిత్తం మొబైల్ ఫోన్ కావాల్సి ఉండగా మోక్షిత నిధి ఫౌండేషన్ నిధి యుపిఎస్‌పి సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇన్స్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రూ.15వేలు విలువ గల సెల్‌ఫోన్‌ను వైరా హెడ్ కానిస్టేబుల్ గని సిబ్బంది విజయరావు, బాల్య, స్థానిక ఇన్స్‌స్టిట్యూట్‌లో ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## సిరిపురం అంగన్‌వాడీ కేంద్రం అక్షరాభ్యాస, బతుకమ్మ వేడుకలు



**వైరా, అక్టోబర్04, ప్రభాతవార్త:**
వైరా మండల పరిధిలోని కెజి సిరిపురం గ్రామంలో రెండో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కిషోర బాలికలకు, గర్భిణీలకు, తల్లులకు, 1098 గురించి పలు సూచనలు చేశారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఉత్సవాలను ప్రారంభించారు. చిన్నారి పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, ఆయా మీరాంబి, ఆశా కార్యకర్తలు నాగేంద్ర, మరియమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా టిఎన్‌జివోస్ వైరా యూనిట్ ఎన్నికలు



**వైరా, అక్టోబర్04, ప్రభాతవార్త:**
కేంద్ర సంఘం ఆదేశానుసారం జిల్లా ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం టిఎన్‌జీవోస్ వైరా యూనిట్ ఎన్నికలు జరిగాయి. ప్రతిష్టాత్మకమైన టిఎన్‌జీవోఎస్ వైరా యూనిట్ ఎన్నికలకు గుర్రం ధనలక్ష్మి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా తన్నీరు ప్రవీణ్, కార్యదర్శిగా దొండా అనంతరాములు, కోశాధికారిగా గుగులోతు వాల్యతో పాటు మరో 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన న్యూటన్ కార్యక్రమాన్ని జిల్లా కోకన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, టిఎన్‌జీవోఎస్ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు పొట్టపెంజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, సభ్యులు జెడ్ఎస్ జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, కె.లలితకుమారి, జిల్లా నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, పెద్దనేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, కందుల విజయ్, బి.రాములు, ఆశాజ్యోతి వైరా యూనిట్ నాయకులు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సత్తుపల్లి నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్, ఇతర నేతలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## రామాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**కారేపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
సింగరేణి మండలం మాదారం సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. పూజారి సురేంద్రశర్మ పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు 37మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎంపీటీసీ బాగం రూప నాగేశ్వరరావు మాట్లాడుతూ.... శరన్నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత భక్తి శ్రద్దలతో పూజలో పాల్గొనన మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా ఈ ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న కోలాటం ఆటలలో ఎంతో ఉత్సాహంగా మహిళలు పాల్గొనడం అభినందనీయమన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. జాతీయ అంతర్జాతీయ రంగాల్లో గ్రామీణ స్ధాయి మహిళలు తమ ప్రతిభను కనబరుస్తూ దేశానికి పేరఉ ప్రతిష్టను తీసుకొసఉ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర నర్మద, తన్నీరు స్వరూప, తన్నీరు సత్యవతి, రాయల విజయ, కిలారి విజయ, వడ్డే ఉష, గుర్రం ఉష, చెరఉకూరి అనసూర్య, చాగంటి పరిమల, చాగంటి శ్రీదేవి, పాపిని సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## మండల పంచాయితీ కార్యదర్శులు నూతన కార్యవర్గ అధ్యక్షుడు నెహ్రూ



**కారేపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :**
సింగరేణి మండల గ్రామ పంచాయితీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పంచాయితీ కార్యదర్శులు ఏర్పాటు చేశారు. ఈ విషయానికి ఎంపీవో అధ్యక్షత వహించారు. మండల పంచాయితీ కార్యదర్శులు అధ్యక్షులుగా నెహ్రూ జనరల్ సెక్రటరీగా హరి, ఉప అద్యక్షుడు మద్దెల వెంకటేష్, శాఖాధికారి కొత్తపల్లి అనుష, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్ర అనిల్‌కుమార్, గౌరవ సలహాదారులు కొండపల్లి అనిల్ కుమార్, కె రామకృష్ణలను ఏకగ్రావంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నెహ్రూ మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీలలో సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యదర్శి తన వంతు సహకారం అందివ్వాలన్నారు. సమయపాలన పాటిసూనత జఠిలమైన సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటిని పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. విధుల నిర్వహణలో ఎవ్వరు నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.

## ప్రారంభమైన దేవి నవరాత్రులు

**ఇనుగుర్తి, అక్టోబర్ 4, ప్రభాతవార్త**
కులమతాలకు అతీతంగా ఓ ముస్లీం పెద్ద తన స్వంత ఖర్చులతో దుర్గాదేవ నవరాత్రులు నిర్వహించడం విశేషం. మండల కేంద్రంలోని లక్ష్మినర్సింహాస్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి నవరాత్రులు అట్టహాసంగా గురువారం ప్రారంభమయ్యాయి, నిర్వహాణ బాద్యతను ముస్లీం వ్యాపారవేత్త ఎస్ఎం హుస్సెన్ నిర్వహిస్తుండటంతో పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఒద్దిరాజు పెద్ద వెంకన్న, వనజపల్లి శ్రీధర్, నాల్లం రఘువీర్, గంజి యాకుబ్‌రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# కల్లూరు డివిజన్ టీఎన్‌జీఓస్ అధ్యక్షులుగా పుల్లయ్య





*తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

కల్లూరు రెవెన్యూ డివిజన్ టిఎన్‌జీఓస్ కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి అయిన తల్లాడ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి. భాస్కర్ వెల్లడించారు. జిల్లా కోకన్వీనర్ కె. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తల్లాడ, కల్లూరు, ఏన్కూరు మండలాల నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులుగా కొత్త పెద్ద పుల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పి.విజయ్‌బాబు, ఉపాధ్యక్షులుగా జి. రామారావు, కోశాధికారిగా వి. వెంకట రమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టి.రంగారావు, మహిళా కమిటీ ఉపాధ్యక్షులుగా విజయనిర్మల, కమిటీ సభ్యులుగా బాలకృష్ణ, భద్రమ్మ, నరేష్, పద్మ, ఛార్లెస్‌శ్రీకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి మాజీ అధ్యక్షులు పి. రామయ్య, అడహక్ కమిటీ సభ్యులు జైపాల్, దుర్గా ప్రసాద్, ఆయుష్ ప్రకాష్, రాధాకృష్ణ, గుంటుపల్లి శ్రీను పాల్గొన్నారు.

***నియామక పత్రాన్ని అందజేసిన భాస్కర్.....***

కల్లూరు డివిజన్ టిఎన్‌జీఓస్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన కె. పెద్ద పుల్లయ్యకు ఎన్నికల అధికారి గంటే భాస్కర్ నియామక పత్రం అందజేశారు. కోలాహలంగా ఎన్నికలు జరగగా మూడు మండలాల నుండి నామినేటెడ్ ఉద్యోగులు హాజరయ్యారు. చివరికి ఏకగ్రీవంగా కమిటీను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తమను కమిటీ సభ్యులు ఏ లక్ష్యం కోసం అయితే ఏకగ్రీవంగా ఎంపిక చేశారో ఆ లక్ష్యం నెరవేరటం కోసం తనవంతు చిత్తశుద్ధిగా బాధ్యతలు నిర్వర్తిసానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పివిఎన్ కాలనీకి సౌకర్యాలు కల్పించండి

*సత్తుపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పివి నర్సింహారావు (సింగరేణి) కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుకు ఐఎన్‌టి యుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐఎన్‌టియుసి నాయకులు వినతిపత్రం అందజేయడం జరిగింది. శుక్రవారం సత్తుపల్లి వచ్చిన జీఎం కు రజాక్ ఆధ్వర్యంలో ఆ సంఘ నాయకులు కలిసి సత్తుపల్లి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని చర్చించడం జరిగింది. పీవీఎన్ కాలనీలో నడుపా యాలను మెరుగు పరచాలని, ఉద్యోగులకు వెంటనే సిఎం, పిఎఫ్ చిట్టీలు అందించాలని, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, శివారులో ఉండటం వల్ల భద్రతా సెక్యూరిటీ చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని, ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైట్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, కాలనీ ఎండి బ్లాక్‌లో పార్కింగ్‌షెడ్ ఏర్పాటు చేయాలని, కాలనీలో ఉద్యోగుల సౌకర్యార్థం సూప ర్ మార్కెట్ ఏర్పాటు చేయాలని, జేవీఆర్ డిస్పెన్సరీని ఆధునీకరించాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారు అందజేయడం జరిగింది. ఐఎటియుసి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, కాసర్ల సమ్మయ్య, రామారావు, కిష్టారం ఫిట్ సెక్రటరీ బాలాజీ, జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు, బి. రాజేశ్వరరావు, దేవిడ్, శ్రీధర్,మురళీ పాల్గొన్నారు.

## టిఎన్‌జివోస్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, చైతన్య ఎంపిక

*సత్తుపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*

సత్తుపల్లి టిఎన్‌జివోస్ యూనిట్ ఎన్నికల్లో జిల్లా అడక్ కమిటీ ఆదేశానుసారం శుక్రవారం ప్రశాంత వాతావరణంలో ఈ దిగువ తెలిపిన వారిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పి. లక్ష్మీ నారాయణ వ్యవహరించగా, సింగిల్ సెట్ నామినేషన్ రావడంతో ఈ దిగువ తెలిపిన వారిని సత్తుపల్లి యూనిట్ కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నిక అధికారి లక్ష్మీనారాయణ ప్రకటించారు. అధ్యక్షులుగా చింతకాయల కృష్ణ, కార్యదర్శిగా చీకటి చైతన్య, కోశాధికారిగా పైడిపల్లి అయోధ్యతో పాటు మరో 12 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ మూడేళ్ల పాడు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కో క న్వినర్ కె. శ్రీనివాస్, టిఎన్‌టిజివోస్ మాజీ అధ్యక్షులు పి. రామయ్య, సభ్యులు జెడ్‌ఎస్. జైపాల్, కొ మరిగిరి దుర్గా ప్రసాద్, కె. లలిత కుమారి, జిల్లా నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్; పెద్ది నేని రాధాకృష్ణ, ఎస్. ప్రకాష్‌రావు, ఎర్రా రమేష్, బజ్జూరి వెం కటేశ్వరరావు, బి. రాములు, ఎస్‌కె. దర్బాబీ, ఆశా జ్యోతి, కందుల విజయ్, సత్తుపల్లి యూనిట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను జిల్లా నాయకులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి, సంక్షేమం విస్మరిస్తే రాష్ట్రం వెనుకబాటు తప్పదు




*పెనుబల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్రం వెనుకబాటుకు గురవుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పలచెలక గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన మాటాడుతూ అభివృద్ధి పేరుతో సంక్షేమం విస్మరిస్తూ అసమానతలు పెరిగి, సమాజంలో అలజడులు అధికమవుతాయన్నారు.అభివృద్ధి లేకుంటే సంక్షేమానికి నిధుల కొరత ఉంటుందన్నారు. రెండింటిని సమానంగా నిర్వరిస్తూ పాలన సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతులకు ఋణమాఫీ, రైతు భరోసా విడుదల చేయాలని, కొత్త రేషన్ కార్డులిచ్చి పథకాలను త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కండే సత్యం, ప్రజా సంఘాల నాయకులు చిరంజీవి, బొమ్మకంటి నాగేశ్వరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## వెంగన్నపేటలో పశు వైద్య శిబిరం



*తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గోపాలమిత్ర పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి నిస్సి జోషి పాల్గొని 31 పశువులను పరీక్షించి, వాటికి గర్భకోశ వ్యాధులకు చికిత్స నందించారు. గేదె దూడలకు నట్టల నివారణ మందు త్రాగించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు టి. నాగభూషణం, ఎం. వెంకటేశ్వరరావు, జూనియర్ వెటర్నరి ఆఫీసర్ నాగరాజు, చొక్కారావు, గోపాలమిత్రలు వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, రమేష్, దాసు, బాబురావు, వెంకటేశ్వర్లు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు

*తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త*



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తల్లాడలో శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో రెండవ రోజు సందర్భంగా శ్రీ గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మర్షి కంచాల సతీష్ శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ లగడపాటి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## సిఎండిని కలిసిన ఐఎన్‌టియుసి నేతలు

*సత్తుపల్లి, అక్టోబర్ 04, ప్రభాతవార్త:*

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ నాయక్ విదేశీ పర్యటనకు వెళ్లి స్వదేశానికి వచ్చిన సందర్భంగా ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు సన్మానం చేశారు. సత్తుపల్లి వచ్చిన సందర్భంగా సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ ఆధ్వర్యంలో ఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, కాసర్ల సమ్మయ్య, రామారావు, కిష్టారం ఫిట్ సెక్రటరీ బాలాజీ, జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ సీహెచ్‌పి నాగేశ్వరరావు, బి. రాజేశ్వరరావు, దేవిడ్, శ్రీధర్,మురళీ తదితరులు సీఎండిని కలిసిన వారిలో ఉన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# కల్లూరు షాదీఖానా పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

*కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త*



కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలోని జామే మస్‌జిద్‌లో నిర్మాణంలో ఉన్న షాదీఖానా పనులను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న షాదీఖానా ముందు స్థలాన్ని షాదీఖానాకి అప్పగించాలని ముస్లిం సోదరులు కోరగా ఫారెస్ట్ ఆధీనంలో ఉన్నందున ఫారెస్ట్ వారికి వేరే చోట స్థలాన్ని కేటాయించి, స్థలమును షాదీఖానాకి మార్చాలని సంబంధిత



ఆర్డీఓకి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, జిల్లా అధికారులు, కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ చంద్రశేఖర్, అటవీశాఖ డిఆర్ఓ గుగులోతు రామ్‌సింగ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు భీమానాయక్, ఉపేందర్, ఆజాము, పిఆర్‌డిఈ రాంబాబు, పిఆర్‌ఎఈ, ఎన్‌ఎస్‌పి ఈఈ లక్ష్మీనారాయణ, డిఈ కరుణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, ఎస్‌కె. ఉస్మాన్, తురాబ్ అలీ, బాజీ, మస్‌జిద్ కమిటీ ఎండి. హనీఫ్, మండల కమిటీ సయ్యద్ అలీ, తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, ప్రవీణ్, ధరావత్ మోహన్ నాయక్, గుగులోత్ ప్రసాద్ నాయక్, బానోతు చందు నాయక్, నోటి కృష్ణారెడ్డి, ముస్లిం నాయకులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి

*కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

ఇటీవల మృతిచెందిన కల్లూరు మేజర్ గ్రామానికి చెందిన నారుమళ్ల



లాలయ్య కుటుంబ సభ్యులను శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీతో ప్రజలకు సేవ చేయడం కమ్యునిస్టులకే సాధ్యం

*నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*
నిజాయితీతో ప్రజలకు సేవ చేయడం కమ్యునిస్టులకే సాధ్యమని నల్గొండ మాజీ శాసనసభ్యుడు, సుందరయ్య విజ్ఞానకేంద్రం బాధ్యులు నంద్యాల నర్సింహారెడ్డి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాయం నందు ఎన్‌జిఆర్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో స్వర్గీయ మందడపు గోపయ్య, అనసూర్యమ్మ దంపతులు, స్వర్గీయ నాగుబండి సత్యనారాయణ, రాములమ్మ దంపతుల జ్ఞాపకార్ధం నూతనంగా నిర్మించిన హాలును నల్గొండ మాజీ శాసనసభ్యుడు నంద్యాల నర్సింహారెడ్డి ప్రారంభించారు. అలాగే, మహిళ కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రంను ముదిగొండ మాజీ ఎంపి మచ్చా లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్ధత వలన ప్రభుత్వ సేవా రంగం నిర్వీర్యమైపోతుందని ఆయన చెప్పారు. ప్రత్యామ్నాయంగా ఎన్నారైలు స్ధానిక ప్రజల భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా రిజిష్టర్

అయిన అయిదు లక్షల ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్ధలు సేవ పేరుతో కొనసాగుతున్నాయని




ఆయన చెప్పారు. అనేక స్వచ్ఛంద సంస్ధల నిర్వాహకులు వ్యాపార దృక్పదంతో సంస్ధలను నిర్వహిస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలకు పరిమితం కాకుండా సుందరయ్య విజ్ఞాన కేంద్రం పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నామని ఆయన చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. మహిళలు కుట్టు శిక్షణా కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గసభ్యుడు బండి రమేష్, ముదిగొండ మాజీ ఎంపిపి మచ్చా లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, ఎన్‌జిఆర్ సేవా ట్రస్టు చైర్మన్ ఏటుకూరి రామారావు, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మీ, మందడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, శీలం అప్పారావు, వల్లంచెట్ల భాస్కరరావు, మందడపు గోపయ్య కుమారులు మందడపు శ్రీనివాసరావు, నారాయణరావు, సాయి, డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నెల్లూరి వీరబాబు, మానుకొండ దుర్గారావు, చెరువు నర్సింహారావు, మాటూరి శేషగిరిరావు, సామాల మల్లిఖార్జున్‌రావు, కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఇన్స్‌ట్రక్టర్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సుర్దేపల్లి బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ



*నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*
ఇటీవల సుర్దేపల్లి గ్రామంలో వచ్చిన వరదల వలన నష్టపోయిన 120 మంది బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నవత ట్రాన్స్‌పోర్టు వారి వాహనాలలో ఉచిత రవాణా సదుపాయంతో తీసుకు వచ్చిన నిత్యావసర వస్తువులను శుక్రవారం సుర్దేపల్లి గ్రామ వరద బాధితులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, నవత ట్రాన్స్‌పోర్టు డిప్యూటి మేనేజర్ ఆర్.శ్రీనివాసరావు, నేలకొండపల్లి నవత ట్రాన్స్‌పోర్టు బ్రాంచ్ ఏజెంట్ గుండా బ్రహ్మం, సుర్దేపల్లి గ్రామ పెద్దలు కడియాల శ్రీనివాసరావు, బలుసు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



*ముదిగొండ అక్టోబర్ 04, ప్రభాతవార్త :*
మండలంలోని గంధసిరి గ్రామంలో పత్తి మిర్చి, వరి పంటలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర పరిశీలించారు. కురిసినటువంటి అధిక వర్షాలకు ప్రత్తిలో రసం పీల్చు పురుగులు, గులిబీ రంగు పురుగు ఆశించానట్లు గుర్తించారు. రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 నుంచి 0.4 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. గులిబీరంగు పురుగు నివారణకు వేపనూనె 1500 పిపియమ్ 5 మిల్లీ లీటర్లు లీటర్ లేదా ప్రొఫెనోపాస్ 2 మిల్లీ లీటర్లు లేదా లాండాసైహాలేత్రిన్ 1 మిల్లీమీటర్ లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ప్రస్తుతం వరిలో ఆకుముడత ఆశిస్తున్నట్లు గమనించారు. దాని నివారణకు కారటప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాన్ ట్రా నీలి ప్రోలు 0.3 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. రైతులు ఎప్పటికప్పుడు పైరును గమనించుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే వీటినుంచి బయటపడే అవకాశం ఉందని రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

– ఉపాధి లేదని మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

ముదిగొండ అక్టోబర్ 04, ప్రభాతవార్త : ముదిగొండ కు చెందిన ఉప్పు నాగ ప్రనీత్, (23) డిగ్రీ పూర్తిచేసి గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగం కోసం కోచింగ్ తీసుకుంటూ ఉన్నాడని గత కొంతకాలంగా ఉద్యోగం రావట్లేదని ఎలాంటి ఉపాధి సాధించలేకపోయానని మౌనంగా ఉంటున్నాడు గత నెల 28 న ఉదయం తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగా ఉద్యోగం సాధించలేకపోయాననే మనోవేదనతో తన ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకోగా వెంటనే గమనించిన వారి బందువులు ఉరి నుండి కిందకు దించి చికిత్స కొరకు ఖమ్మం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం చనిపోయినాడు, మృతుని తండ్రి ఉప్పు భాస్కర్‌రావు ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు సీఐ మురళి తెలిపారు.

## బాలత్రిపుర సుందరిదేవిగా అమ్మవారు




*ఎర్రుపాలెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:*
తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రాత:కాల అర్చన, యాగశాల నందు అవాహిత దేవత పూజలు, జపములు, మండపరాధనలు, కలశస్థాపన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎర్రుపాలెం గ్రామానికి చెందిన చీదెళ్ల వెంకటరామన్ దంపతులు పద్మావతి అమ్మవారికి ముత్యాల కవచం సమర్పించారు. అనంతరం 200మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకు డు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ఆలయ సిబ్బంది, అర్చకులు కె.విజయ కుమారి, ఉప్పల మురలీమోహన్‌శర్మ, రాజీవ్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## తాగునీటి పథకాలకు బోర్లు, మోటార్ ఏర్పాటు



*ఎర్రుపాలెం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:*
మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన దాత యరమల పూర్ణచంద్రారెడ్డి సహకారంతో భీమవరం, అయ్యవారిగూడెం గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు నూతనంగా బోర్లు, మోటారును శుక్రవారం ఏర్పాటుచేశారు. భీమవరం బీసీ కాలనీలో తాగునీటి పథకానికి రూ.1.70లక్షలతో బోరు అయ్యవారిగూడెంలో రూ.1.50లక్షలతో మోటార్‌ను ఏర్పాటుచేశారు. అగ్రహారంలో రూ.పదివేలతో చేతిపంపు, హరిజనవాడలోని శ్మశాన వాటికలోని చేతిపంపు మరమ్మతులు చేసినట్లు దాత తెలిపారు. భీమవరం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట వర్షపునీరు, మురుగునీరు పారేందుకు రూ.1.50లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేశారు. తాగునీటి ఇక్కట్లు, గ్రామసమస్యలను తీర్చిన దాత యరమల పూర్ణచంద్రారెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, గుర్రాల శ్రీనివాసరెడ్డి, యరమల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## 5వ తేదీ నుంచి శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



*నేలకొండపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త:*
ఈ నెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు శ్రీస్వామి వారి అధ్యయన బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్, ఆలయ అర్చకులు తూపురాణి మధుసూధనాచార్యులు శుక్రవారం నేలకొండల్లి నందు స్ధానిక విలేకరులకు తెలిపారు. ఈ నెల 9వ తేదీన రాత్రి 7గంటలకు శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవ జరుపనున్నట్లు వారు చెప్పారు. అలాగే, 12వ తేదీ సాయంత్రం 4గంటలకు దసరా సేవ, పారువేట, శమీపూజ వేడకలలో శ్రీస్వామి వారు పాల్గొంటారని వారు చెప్పారు. అంతేకాక, ఈ నెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ప్రాతకాలార్చన, ప్రభోదిక, బాలభోగము, పరమ పదోత్సవం, విష్ణుసహస్ర పారాయణం, విశ్వకేసన, ఆరాధన, పుణ్యావాచనం, రక్షా బంధనం, ధీక్షా వస్త్రధారణ, అంకురారోహణ, మత్సంగ్రహణం, దేవతాహ్వానం, నిత్యహవచనం, ధ్వజారోహణ, ఆరగింపు, హారతి, గరుడసేవ, హనుమత్సేవ, దోపుసేవ, తీర్ధప్రసాద వినియోగాలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# రాష్ట్రంలో సౌర విద్యుత్తును బలోపేతం చేసే చర్యలు





- పైలట్ ప్రాజెక్టు ద్వారా అధ్యయనం
- రెడ్కో, విద్యుత్ శాఖ సంయుక్తంగా ముందుకు
- సిరిపురం కొండారెడ్డిపల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు
- సిరిపురం గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన విద్యుత్ శాఖ సీఎండి వరుణ్‌రెడ్డి

**మధిర అక్టోబర్ 04, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంప్రదాయ విద్యుత్ వినియోగాన్ని పెంపొందించే దిశగా సౌర విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ సీఎండి కె.వరుణ్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో సౌర విద్యుత్తు వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేసే చర్యల్లో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మధిర నియోజకవర్గ పరిధిలోని మధిర మండలం సిరిపురం గ్రామంలో శుక్రవారం ఆయన అధికారులు రెడ్కో అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో వ్యవసాయ క్షేత్రాలను గృహాలను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన రైతులు గృహ యజమానులతో కలిసి ప్రాజెక్టుపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వ్యక్తం చేసిన పలు అంశాలపై ఆయనతోపాటు రెడ్కో అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎండి వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు సంబంధించి భవిష్యత్తుడిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని సాంప్రదాయ ఇంధన వనరులను సద్వినియోగం చేసుకునే దిశగా సౌర శక్తిని ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి వినియోగాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనలతో ఈ అంశాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని, డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గ పరిధిలోని సిరిపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ గ్రామాలలో ఉన్న గృహాలకు, రైతులకు చెందిన వ్యవసాయ భూముల పంపుసెట్లకు రెడ్ క్యాప్ ద్వారా సోలార్ ప్యానల్‌లను ఏర్పాటు చేసి తద్వారా విద్యుత్ ఉత్పత్తిని వినియోగాన్ని, మిగులు విద్యుత్తును అంచనా వేయడానికి సంబంధించి సాంకేతికపరమైన ప్రణాళికలను, చర్యలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సిరిపురం గ్రామంలో 1011 కుటుంబాల ఇండ్లను, 511 రైతులకు చెందిన వ్యవసాయ క్షేత్రాలను గుర్తించడం జరిగిందని సీఎండి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు గ్రామాలలో గడిచిన వారం రోజుల నుండి స్థానిక విద్యుత్ శాఖ, రెడ్కో అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే గ్రామంలో సౌర విద్యుత్‌కు సంబంధించిన పానెల్‌లను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ వినియోగాన్ని మిగులు విద్యుత్తును పవర్ గ్రిడ్‌కు అనుసంధానం చేసే ప్రక్రియకుగాను చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో విద్యుత్ వినియోగానికి, రైతుల పొలాలలో ఏర్పాటు చేసే పంపుసెట్లకు గాను సౌర విద్యుత్ వ్యవస్థ ఉపకరణాలకు సంబంధించి ప్రజలు రైతుల నుండి ఎటువంటి మొత్తాలను వసూలు చేయడం జరగదని పూర్తిగా ఉచితంగా ప్రభుత్వమే చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు సత్ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి, తదనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సమస్యను పరిష్కరించే దిశగా ఈ ప్రాజెక్టును విస్తృతం చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని సీఎండి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెడ్కో వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.అనీల, జనరల్ మేనేజర్ జి.సత్యవరప్రసాద్, టీజీఎన్పీడీసీఎల్ జిఎం (ఐపిసి) మల్లిఖార్జున్‌రావు, డిఈ (ఐపిసి) అమర్‌నాథ్, ఖమ్మం సర్కిల్ ఎస్‌ఈ ఏ.సురేందర్, వైరా డిఈ హీరాలాల్, మధిర ఏడిఈ అనురాధ, రూరల్ ఏఈ కె.నాగేశ్వరరావు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# క్రీడలతో ఉల్లాసం

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- ఆటలతో స్నేహభావం పెరుగుతుంది
- మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 4 :**



క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు స్టేడియంలో గంట్ల కోటేశ్వరరావు జ్ఞాపకార్థం గంట్ల రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఇటువంటి స్పోర్ట్స్ కార్యక్రమాలను మరెన్నో చేపట్టాలని అన్నారు. గంట్ల రాంబాబు తన తండ్రి జ్ఞాపకార్థం క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నో సంవత్సరాలుగా అనేకమంది క్రీడాకారులకు ఉపయోగపడుతున్న మణుగూరు గ్రౌండ్ అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్, ఏరియా సింగరేణి జీఎం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు తీసుకువస్తానన్నారు. అనంతరం మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆటలతో స్నేహభావం పెరుగుతుందని, ప్రతిఒక్కరు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని, ఇటువంటి స్పోర్ట్స్‌లో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరాన్కి నవీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బాధితులను ఆదుకుంటాం

**: ఎమ్మెల్యే**

**దెబ్బతిన్న ఇళ్ల స్థానే పక్కా గృహాల నిర్మాణాకి కృషి : కలెక్టర్**

**దెబ్బతిన్న ఇళ్ల ప్రదేశాలను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్**





**సత్తుపల్లి,అక్టోబర్ 04, ప్రభాతవార్త:** సింగరేణి ఓపెన్‌కాస్టు గనులలో ఉపయోగిస్తున్న బాంబ్ బ్లాస్ట్ మూలంగా మండలంలోని కిష్టారం ఎస్సీ, బీసీ కాలనీ మరియు శైలో బంకర్ ప్రభావం మూలంగా కాలుష్యానికి గురవుతున్న అంబేద్కర్ కాలనీ వాసులు గత కొంత కాలంగా పడుతున్న ఇబ్బందులను ఎట్టకేలకు వారి బాధలకు విముక్తి కలిగే మార్గం స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ కృషి ఫలితంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు వారి సిబ్బంది దెబ్బతిన్న ప్రదేశాలను శుక్రవారం పరిశీలించారు. కిష్టారం ఓపెన్ కాస్టులో ఉపయోగిస్తున్న బాంబ్ బ్లాస్టింగ్‌కు ఎస్సీ, బీసీ కాలనీలోని ఇళ్ల బీటలువారి ఇటీవల వారం రోజులపాటు కురిసిన ప్రభావం వల్ల నాని కూలిపోయిన ఇళ్లను ఎమ్మెల్యే , కలెక్టర్, సింగరేణి అధికారులు స్వయంగా పరిశీలించి బాధిత కుటుంబాలు పడుతున్న బాధలను కళ్లారా చూసి మహిళల ఆవేదనను విని కలెక్టర్, ఎమ్మెల్యే చలించిపోయారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి మాట్లాడుతూ సింగరేణి ఓపెన్‌కాస్టు మూలంగా గత పది సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సంక్షేమం, వారి ఆరోగ్యం ముఖ్యమని గెలిచిన తరువాత తొలిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆమె అన్నారు. వర్షాకాలంలో ప్రజల ఇళ్లు చాలా దెబ్బతిన్నాయని, ప్రజలు ఇళ్లలో ఉండే పరిస్థితిలేదని, ప్రత్యేక సర్వే చేసి అందరికీ న్యాయం చేయాలని ఎమ్మెల్యే డా. రాఘమయి అన్నారు. బ్లాస్టింగ్;, వర్షాల కారణంగా ఇళ్లు శిథిలావస్థలో ఉన్నాయని, వాటి స్థానే పక్కా ఇళ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని సింగరేణి జీఎం వద్ద ఇప్పటికే ఇళ్ల నిర్మాణాకి కొన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని , మిగిలిన నిధులు విడుదల చేయించి ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా అయ్యే విధంగా చూస్తామని జిల్లా కలెక్టర్ ముజ్మిల్‌ఖాన్ అన్నారు. గ్రామాల్లో ఉండాల్సిన మౌలిక వసతులైన పాఠశాలలు, వైకుంఠదామాలు, త్రాగునీటి సరఫరా తదితర మౌలిక సౌకర్యాలు కల్పించడానికి సింగరేణి సంస్థతో కలిసి పనిచేస్తామని కలెక్టర్ అన్నారు. కొంత మంది చేసే త్యాగాల కారణంగా అందరికీ లాభం లభిస్తున్నప్పటికీ త్యాగాలు చేసిన వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఎస్సీ, బీసీ కాలనీ బాధితులు పదేళ్ల నుండి ఇబ్బందులు పడుతున్నారని, శైలో బంకర్ నుండి విపరీతంగా కాలుష్యం వచ్చి వందల మంది మృతి చెందారని, స్వార రాజకీయాలో శైలో బంకర్‌ను ఇక్కడ పెట్టించారని, సింగరేణి ప్రభావం ఇల్ల 350 ఇళ్లు దెబ్బతిన్నాయని మాకు పదవి ముఖ్యం కాదు, ప్రజలు ముఖ్యమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఆశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా. మట్టా దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, సిఐ టి. కిరణ్, సత్తుపల్లి, కల్లూరు ఎఎంసి ఛైర్మన్‌లు దోమ ఆనంద్, భాగం నీరజ చౌదరి కిష్టారం, జేవీఆర్ ప్రాజెక్టు అధికారులు ఎస్‌వో -2 జీఎం కోటి రెడ్డి, సివిల్ జీఎం సూర్యనారాయణ, సివిల్ ఏజీఎం రామకృష్ణ, కిష్టారం, జేవీఆర్ ఓ సీల ప్రాజెక్టు అధికారులు ఎంవి. నర్సింహారావు, ప్రహ్లాద్, కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు ఎండి. రజాక్,సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, సత్తుపల్లి టిప్పర్స్ అండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావి నాగేశ్వరరావు, గ్రామ ప్రముఖులు ఉడతనేని అప్పారావు, కొలవనేని ధనుంజయ్, చెట్టుమాల ఈశ్వర్, ఫారెస్టు రేంజర్ స్నేహలత, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కనకదుర్గ, ఎ ఒపిడివో సిహెచ్. నాగేశ్వరరావు, తహసీల్దార్ యోగీశ్వరరావు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.